## మళ్లీ ఏదో కుట్రకు తుప్పునాయుడు స్కెచ్



### ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

ప్రధాని మోదీ, సీఎం జగన్ విశాఖ బహిరంగసభకు హాజరైన జన సముద్రాన్ని చూసి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఫిట్స్ వచ్చి కొట్టుకుంటున్నాడని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. ఆదివారం ట్వీట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను వివరించారు. తెలుగుదొంగల పార్టీ తుప్పునాయుడు మళ్లీ ఏదోకొత్త కుట్రకు స్కెచ్ వేశాడని మండిపడ్డారు. బాబు రాజకీయ జీవితం అంతా ఇంతేనని తాను పరుగెత్తలేదు ముందు ఉరికే వారికి కాళ్లడడం పెట్టి పడేయాలని చూస్తాడని ఎద్దేవా చేశారు.

### 2024లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయానికి లోకేష్ కారణంకానున్నారు...

టీడీపీ నేత నారా లోకేష్ పాదయాత్ర ద్వారా ఏపీ ప్రజలకు బట్టబయలవుతాడని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అతను రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వైఎస్సార్‌సీపీకి మెజారిటీ పెరుగుతుందన్నారు. 2024 ఏపీలో వైఎస్సార్‌సీపీ అఖండ విజయానికి లోకేష్ పాదయాత్ర కారణం కానుందని ఆయన చెప్పారు.

### వైఎస్సార్‌సీపీకి రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరొక అజెండా లేదు

వైఎస్సార్‌సీపీకి రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరొక అజెండా లేదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి స్వార్ధ ప్రయోజనాలే వుంటాయని ప్రతి ఎన్నికకు పొత్తుల అజెండా మారుతుందని చెప్పారు. విశాఖలో జరిగిన ప్రధాని సభలో సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విభజన హామీలను సహృదయంతో పరిష్కరించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తిచేశారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వంతో తమ అనుబంధం రాజకీయాలకు అతీతమని, తమకు రాష్ట్ర ప్రయోజనాలు తప్ప మరో అజెండా లేదు.. ఉండబోదని ఆయన స్పష్టంచేశారని తెలిపారు.

## జగన్ ప్రభుత్వంలో సంక్షేమం అద్భుతం



### పరోక్షంగా అంగీకరించిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ : గిరిజన సహకార సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి

విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలను ఏమీ తొలగించమని విజయనగ రంలో జరిగిన కార్యక్రమంలో జనసేన అధినేత పవణ్‌కళ్యాణ్ స్పష్టం చేయడం.... జగన్ ప్రభుత్వంలో సంక్షేమం అద్భుతమని పరోక్షంగా ఆయన అంగీకరించడమేనని గిరిజన సహకార సంస్థ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి వివరించారు. రాష్ట్రంలో 31 లక్షల మంది పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఏ రాష్ట్రంలోనూ జరగని ఇళ్ళ నిర్మాణం ఏపీలో జరుగుతుందన్నారు. హౌసింగ్‌లో కూడా సీఎం జగన్ ఘనతనూ త్వరలో పవన్ కళ్యాణ్ అంగీకరిస్తారని ఆమె వివరించారు.

## పారిశ్రామిక నగరంగా అచ్యుతాపురం





### - త్వరలోనే పూడిమడకలో ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన
### - యమ రిబ్బన్ కంపెనీ శంకుస్థాపన సభలో మంత్రి అమర్‌నాథ్ వెల్లడి

యలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం ప్రాంతం పారిశ్రామిక నగరంగా ఆంధ్రప్రదేశ్ ముఖ చిత్రంలో నిలుస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చెప్పారు. సుమారు 300 కోట్ల రూపాయల వ్యయంతో ఎలమంచిలి నియోజకవర్గంలోని పూడి గ్రామంలో 15.76 ఎకరాల్లో చైనాకు చెందిన యమ రిబ్బన్ కంపెనీ నిర్మాణానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే స్టీల్‌ప్లాంట్, హెచ్పీసీఎల్, షిప్‌యార్డ్, బిహెచ్ఇఎల్ వంటి అనేక భారీ పరిశ్రమలతో పెద్ద పారిశ్రామిక నగరంగా విశాఖ వెలుగొందుతోందని ఇదే సమయంలో అచ్చుతాపురం సెజ్‌లో మరిన్ని పరిశ్రమలు కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయని దీనికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పారిశ్రామిక ప్రగతికి అనుగుణంగా తీసుకుంటున్న నిర్ణయాలే కారణమని అన్నారు. 300 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పనున్న మిగతా11లో



## విశాఖ తీరంలో ఉత్సాహంగా నేవీ మారథాన్

అల్లిపురం, నవంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ తీరంలో ఆదివారం నేవీ మారథాన్ ఉత్సాహంగా సాగింది. శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ఫుల్ మారథాన్ (42కె), ఆఫ్ మారథాన్ (21కె), 10కె, 5కె విభాగాల్లో దాదాపు ఇరవై వేల మంది యువతీయువకులు పాల్గొని పరుగులు తీశారు. ముందుగా ఆర్కేబీచ్ సమీపంలోని కాళీమాత ఆలయావరణలో నేవీ అధికారులు, సినీనటులు, మిలింద్ సోమన్, అడివిశేషు జెండా ఊపి ఈ మారథాన్‌ను ప్రారంభించారు. ఫుల్ మిగతా11లో





## ఘనంగా ప్రారంభమైన విరాట్ హిందూ సమ్మేళనం



అల్లిపురం, నవంబర్ 13, ప్రభాతవార్త

మహావిశాఖ నగరంలో తొలిసారిగా నిర్వహిస్తున్న విరాట్ హిందూ సమ్మేళనం ఘనంగా ప్రారంభమైంది. ఎంవిపీ కాలనీలోని ఆళ్వార్ దాస్ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం ఈ సమ్మేళనం మొదలైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుండి హిందూ సమాజం అధిక సంఖ్యలో పాల్గొంది. ఈ సమ్మేళనంలో దేశ నలుమూలల నుండి పీఠాధిపతులు హాజరయ్యారు ఋషికేష్, ఆయోధ్య, వారణాసి, మధుర, నైమిశారణ్యం, చిత్రకూట్, చత్తుష్ఘడ్, ఒడిశా, తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది పీఠాధిపతులు, సాధుసంతులు, నాగసాధువులు, అఘోరాలు హాజరయ్యారు.

ఎంతో భక్తి శ్రద్ధలతో గోపూజ, శివార్చనతో సమ్మేళనం ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తి బృందాలు హనుమాన్ చాలీషా, విష్ణుసహస్రనామం, లలితా సహస్రనామం పఠించాయి, భక్తులు కోలాటం సాము గారిడి, ప్రదర్శించారు. ఎం రామచంద్రమూర్తి డి.శ్రీనివాస్ వర్మ, సూర్యప్రకాష్ తదితరులు కార్యక్రమ నిర్వహణా బాధ్యతలను చెప్పారు.

## డిసెంబర్ 2న హిట్2 విడుదల..

### హీరో అడవిశేషు

అల్లిపురం, నవంబర్ 13, ప్రభాతవార్త

ఎంతో సాధారంగా, వినోదాత్మకంగా ఉండే పోలీసు అధికారికి సవాల్‌గా నిలిచిన హత్య కేసును ఎలా చేధించారు. అనేది హిట్2 చిత్రం అని ప్రేక్షకులు విజయవంతం చేయాలని హీరో అడవిశేషు కోరారు. డిసెంబర్ 2న హిట్2 చిత్రం విడుదల కానున్న నేపధ్యంలో యూనిట్ సభ్యులు చిత్ర ప్రమోషన్‌కు నగరంలో ఆదివారం సందడి చేశారు. ఈ సందర్భంగా ఒక హోటల్ నందు విలేకరుల సమావేశంలో హీరో అడివిశేషు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి విశాఖలో పెరగడంతో ఈ నగరంతో అనుభంధం ఏర్పడింది. విశాఖ వాసిగా ఇక్కడ యాసతో ఈ చిత్రంలో పోలీసు అధికారిగా నటించాను ఎంతో సరదాగా ఉండే పోలీసు అధికారికి తమకు సంబంధించిన వ్యక్తి హత్య కేసు సవాల్‌గా నిలుస్తుంది. అది ఎలా చేధించాడు అనేది ఈ చిత్రం అన్నారు.





హీరో నాని నాకు మంచి మిత్రుడు అలాగే నా ప్రతి చిత్రానికి సపోర్ట్ చేస్తూ నాకు లక్కి పర్సన్‌గా నిలిచారు. ఈ చిత్రానికి హీరో నాని నిర్మాతగా నాకు ఎంతో అండగా నిలిచారు. హీరోయిన్ మీనాక్షిచౌదరి పాల్గొని మాట్లాడుతూ హిట్టు చిత్రంలో నటించిన చాలా ఆనందంగా ఉంది నాక్యారెక్టర్‌కి మంచి గుర్తింపు వస్తుంది. విశాఖలో మూడు నెలలు షూటింగ్ లో పాల్గొన్నారు. ఇక్కడ అందామైన బీచ్, పక్కనే కొండలు నాకు బాగా నచ్చి ఫేవరేట్ సిటీగా మారింది. చిత్ర రచయిత దర్శకుడు డాక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ హిట్2 చిత్రం విశాఖలో 70 శాతం మూడు నెలల పాటు షూటింగ్ చేశాం. ఇక్కడ వారు మమ్మల్ని ఎంతో ఆత్మీయంగా చూసుకున్నారు. విశాఖలో షూటింగ్ ముందే ఇక్కడ యాస భాషపై ప్రత్యేకంగా పరిశీలన జరిపారు. అనంతరం బాలయ్య అన్ స్టాపబుల నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. అడవిశేసు బాలయ్య అన్ స్టాపబుల్ సీజన్-2లో నేను హీరో శర్వానంద్ కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది, బాలయ్య చాలా సీరియస్‌గా ఉంటారేమో అని టెన్షన్‌గా నేను, శర్వా షోకు వెళ్ళాం కానీ బాలయ్య చాలా సరదాగా వ్యవహరించారు హోస్ట్‌గా బాలయ్య ఎంతో ఫన్ క్రియేట్ చేసిగా మాతో కలిసి పోయిన తీరు గొప్ప అనుభూతి ఇచ్చిందన్నారు.

## అరకులోయలో కనువిందు చేస్తున్న అందాలు

### మాడగడ హిల్ కొండకు పెరుగుతున్న ఆదరణ

అరకులోయ, నవంబర్ 13, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రమైన అందాల అరకులోయలోని అందాలు పర్యాటకులను తన అంద చందాలతో కనువిందు చేస్తు న్నాయి. ముఖ్యంగా ప్రస్తుత సీజన్‌లో దర్శన మిచ్చే దట్టమైన పొగమంచు, వణికించే చలిపులి, ఇట్టే ఆకర్షించే వలిసెల సొగసులతో పాటు, ఇటీవల వెలుగులోకి వచ్చిన మాడగడ మోఘాల కొండ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటు న్నాయి. దేశ, విదేశీ పర్యాట కులను తన సోయగాలతో అలరించే అరకులోయకు ప్రస్తుతం పర్యాటకులు తాకిడి విపరీతంగా పెరిగింది. ఇక్కడి సందర్శిత ప్రాంతాలు సందర్శకులతో సందడి చేస్తున్నాయి. ముఖ్యంగా మాడగడ హిల్స్‌లో మంచు అందాలు అదరహో అనిపిస్తున్నాయి.



పాల సము ద్రాన్ని తలపించే అందాలు మాడగడ హిల్స్ సొంతం చేసుకోవడంతో ఆ అందాలను తిలకించడానికి పర్యాటకులు బారులు తీరుతున్నారు. దీంతో ఆ ప్రాంతం పర్యాటకులతో రద్దీగా మారింది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన అందాల అరకులోయలో కొత్త,కొత్త అందాలు వెలుగులోకి వస్తుండడంతో ప్రకృతి ప్రేమికుల ఆనందానికి అవదులు లేకుండా పోతుంది. ఏపిలో ఇంతటి అందాలు మరెక్కడా ఉండవని, పేరుకు తగ్గట్టుగానే ఇక్కడి అందాలు అద్భుతమని సందర్శకులు పేర్కొంటున్నారు. అరకులోయ పర్యటన తమ మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అంతరాష్ట్ర సందర్శకులు కొనియాడుతున్నారు. ఇదిలాఉండగా అరకులోయ గత వారం రోజులు నుండి పర్యాటకులతో నిండి పోగా, పర్యాటకం పై ఆదారపడి జీవిస్తున్న వ్యాపారులు బిజీగా మారిపోయారు. ఏది ఏమైనప్పటికీ ప్రకృతి అందాలు తిలకించాలంటే అరకులోయకు రావాల్సిందే, ఇక్కడి అందాలకు ముగ్ధులవ్వాల్సిందే.

# 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేయండి

## కరపత్రాలు ద్వారా పాడేరు గ్రంథాలయ అధికారిని సత్యవతి ప్రచారం



పాడేరు, నవంబర్ 13,ప్రభాతవార్త

55వ జాతీయగ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ జరగనున్నాయని ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని పాడేరు గ్రంథాలయం అధికారిణి ఎం.సత్యవతి పిలుపు నిచ్చారు. ఆదివారం అల్లూరి జిల్లా పాడేరు జిల్లా కేంద్రంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన ప్రచారంలో భాగంగా పట్టణంలో ఉన్న వివిద వ్యాపారులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కరపత్రాలను అందజేసి గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని సత్యవతి కోరారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అధికారిణి సత్యవతి మాట్లాడుతూ 55వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలను ప్రతీ ఏడాది నిర్వమించే విధంగానే ఈ ఏడాది ఘనంగా నిర్వమించనున్నామని ఆమె తెలిపారు.గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వ తేదీన గ్రంథాలయం వారోత్సవాలు ప్రారంభించనున్నామని అలాగే పతాక అవిష్కరణ చేయనున్నామన్నారు.15వ తేదీన పుస్తక ప్రదర్శన, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం, పుస్తకాలు చదవటం వలన ఉపయోగాలను వివరించే కార్యక్రమాలు చేయనున్నామన్నారు. 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమానికి కృషి చేసిన డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్. పోతూరు నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య వంటి నాయకుల సంస్మరణ దినోత్సవం నిర్వహించున్నామని గ్రంథాలయఅధికారిణి సత్యవతి తెలిపారు. 17వ తేదీన కవి సమ్మెళనాలు ప్రముఖుల ప్రసంగాలు, 18న విద్యార్థినీ విద్యార్థులకు వకృత్వపు పోటీలు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు గ్రంథాలయ ఆవరణలో నిర్వహించనున్నామని లైబ్రరియన్ సత్యవతి తెలిపారు.19వ తేదీన మహిళా దినోత్సవం మాజీ ప్రధాని ఇంధిరాగాంధీ జయంతి మరియు దిశ చట్టం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామన్నారు. 20వ తేదీన డిజిటల్ లైబ్రరీపై అవగాహన, చదవటం మాకిష్టం దినోత్సవం ముగింపు కార్యక్రమం ఉంటుందని పాడేరు గ్రంథాలయం అధికారిణి ఎం.సత్యవతి తెలియజేసారు. గ్రంథాలయ వారోత్సవాల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు.

# 'ప్లాస్టిక్' వ్యర్థాల నిలయాలు.. పర్యాటక ప్రదేశాలు

## లోపించిన వ్యక్తిగత బాధ్యత- కానరాని అధికారుల పర్యవేక్షణ



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

ఎంతో సుందరంగా కనిపిస్తూ మనసుకు ఆహ్లాదాన్ని అందించే పలుపర్యాటకప్రదేశాలు ఇప్పుడిప్పుడే ప్లాస్టిక్ వ్యర్థాల నిలయాలుగా మారిపోతున్నాయి. దీనితో పచ్చదనంతో సుందరంగా కనబడాల్సిన కొన్ని ప్రదేశాలు ప్లాస్టిక్‌వ్యర్థాలతో డంపింగ్‌యార్డులను తలపిస్తున్నాయి. మండలంలోని గాదిగుమ్మి, చింతవానిపాలెం, లూసాం తదితర మారుమూలగ్రామాల్లో ఎంతో అందమైన జలపాతాలు ఉన్నాయి. ఈ జలపాతాలకు సుదూరప్రాంతాలనుండి ఎంతోమంది పర్యాటకులు ప్రతిఏడాది వస్తూ, ప్రకృతి అందాలను ఆశ్వాదిస్తూ, ఆనందంగా గడిపివెళ్లా ఉంటారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఈ పర్యాటకలు తాము తమవెంట ఆహారపదార్థాలు, తాగునీరు, మద్యం తదితర తినుబండారాలను తెచ్చుకోవడానికి వినియోగించే ప్లాస్టిక్‌కవర్లు, గాజుసీసాలు మాత్రం ఆ ప్రదేశాల్లోనే నిర్లక్ష్యంగా పడేసి వెళ్లిపోతున్నారు. దీనితో రోజు రోజుకూ ఈ జలపాతాల పరిసరాలు ప్లాస్టిక్‌వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీనితో అందంగా కనిపించే ఈ పర్యాటకప్రాంతాలు కాస్తా క్రమక్రమంగా అసహ్యంగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితిని కొంతమంది ప్రకృతిప్రియులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితిని నివారించాలంటే అధికారులు కలుగజేసుకుని గ్రామసచివాలయాల వారీగా జలపాతాలు తదితర పర్యాటకప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలకువచ్చే పర్యాటకులకు నియమనిబంధనలు విధిస్తే పరిస్థితి అదుపులోనికి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే పర్యాటకులు కూడా సామాజిక,వ్యక్తిగత బాధ్యతపాటిస్తే వ్యర్థాలు యాదృచ్ఛికంగా మాయమవుతాయని మరికొంతమంది అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ వేంకటేశ్వర గానా అమృతం బృందం కచేరి



చోడవరం, నవంబరు 13, ప్రభాతవార్త

విశాఖ రుషికొండ తిరుమల తిరుపతి దేవస్థానంలో చిన్న సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు శ్రీ వేంకటేశ్వర గానా అమృతం బృందం కచేరి నిర్వహించారు. కచేరిలో పాల్గొన్న సభ్యులు కలగర్ల అనిత, సుర్ల మణిమాల, బంటు సత్యమని, అడపా భూలక్ష్మీ, పసుమర్తి సుధ, పికేటి పదమ, కందుకూరి లక్ష్మీ, మరియు తగరపువలస, చోడవరం శ్రీ త్యాగరాజ వాయిద్య సంగీత పాఠశాల ప్రన్సిపాల్ రాయవరపు నానాజీ విశాఖ వాసులు వీరంతా సుమారు 20మంది తిరుమల తిరుపతి దేవస్థానం వీరికి గానా అమృతం కచేరి అవకాశం కల్పించారు.

# స్వయంభూ గౌరీశ్వర స్వామి ధ్వజస్తంభం పనులకు శంకుస్థాపన



చోడవరం, నవంబరు 13, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి సన్నిధిలో ధ్వజస్తంభ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆదివారం ముహూర్తం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ ప్రోత్సాహకులు జయదేవ్ ఆలయ చైర్మన్ గునూరు సత్యనారాయణ మరియు ధర్మకర్తల మంచలి కార్య నిర్వహణాధికారి ఎస్‌వీవీసత్యనారాయణ జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్ అర్చకులు కొడమంచిలి చలపతిరావు శ్రీనివాస్ తదితరలు పూజ ముహూర్తం చేసి ధ్వజస్తంభం పనులు మొదలు పెట్టారు.

# స్వయంభూ స్వామివార్లను దర్శించుకున్న అడిషనల్ జడ్జి



చోడవరం, నవంబరు 13, ప్రభాతవార్త

చోడవరం తొమ్మిదవ అడిషనల్ జడ్జి సింగలూరి మహేంద్ర ఫణికుమార్ స్వయంభూ విఘ్నేశ్వర స్వామిని స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి దేవాలయాలును దర్శించుకున్నారు.

# యోగ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం




చోడవరం, నవంబరు 13, ప్రభాతవార్త

చోడవరం ఉషోదయ కళాశాలలో ఏపీ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో 35వ యోగాసన చాంఫియన్‌షిప్ 2022 పోటీల్లో విజేతలుగా నిచిలిని వారికి చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని పురస్కరిం చుకుని ధర్మశ్రీ మాట్లాడుతూ మనల్ని మనం తెలుసుకోవడమే యోగ యొక్క అంతిమ లక్ష్యమన్నారు. నిత్యం యోగ ఆధ్యాన సాధనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మారుతున్న పరిస్థితుల వల్ల యాంత్రిక జీవనంలో కోపోలు, ధ్వేషాలు అధికమవుతుండటం ఆందోళనకరమన్నారు. ఏకాగ్రత నిర్మలమైన మనస్సుతో ఆచరణీయమైన జీవనాన్ని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. యోగ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ధర్మశ్రీ చేతులు మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్ ప్రతినిధులు, మరియు ఉషోదయ కళాశాల ప్రిన్సిపాల్ రమణాజీ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటన

## అంతాడ, బంగారంపేట గ్రామ సచివాలయాల ప్రారంభం

కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

ఈనెల 14న మండలంలోని అంతాడ, బంగారంపేట పంచాయితీల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పర్యటించనున్నట్టు ఎంపిడిఓ మేరీరోజ్, అలాగే మండలవైసిపివర్గాలు వేర్వేరు ప్రకటనల ద్వారా తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఎమ్మెల్యే పర్యటనలోభాగంగా తొలుత బంగారంపేట గ్రామసచివాలయభవనాన్ని ప్రారంభించి, అటుపై కొత్తపల్లి, తాటిమానుపాలెం, మునసల, దోమలగొంది గ్రామాల్లో నిర్వహించనున్న గడప గడపకూ మనప్రభుత్వం పాల్గొంటారని వివరించారు. అటుపై అంతాడ గ్రామసచివాలయభవనాన్ని, రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మరలా అంతాడ, రాతిమామిడి గ్రామాల్లో గడసగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మరసటిరోజైన ఈనెల15న కూడా ఈ పంచాయితీల్లో నిర్వహించనున్న గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పాల్గొననున్నారని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతోపాటు ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, నేతలు గాడిసత్తిబాబు, కొప్పురాజులమ్మ తదితరులు పాల్గొననున్నారు.

# పర్యాటక కేంద్రాలకు పోటెత్తిన పర్యాటకులు

## - వంజంగి మేఘాల కొండకు, కొత్తపల్లి జలపాతం వద్ద కిక్కిరిన పర్యాటకులు - వేలసంఖ్యలో పర్యాటకులు రాక



పాడేరు, నవంబర్ 13,ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రంమైన పాడేరు మండలం వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి ఆదివారం తెల్లవారు జామునుంచే తెలుగురాష్ట్రాల నలుమూలల నుంచి పర్యాటకులు రావడంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో కిక్కిరిసిపోయింది.వంజంగి వెళ్లే రహదారి పొడవునా వందలాది వాహనాలు బారులు తీరాయి.దీంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో సందడిగా మారింది.వివిద ప్రాంతా లనుంచి పర్యటకులు వంజంగి కొండ ప్రాంతంలో ఇచ్చే ప్రకృతి అందాలైన మేఘాల అందాలు అలాగే కొండల మద్య నుంచి తెల్లవారుజామున ఉదయించే సూర్యుడు కాంతి కిరణాలు అద్భుతంగా



కనిపించడంతో పర్యాటకులు తన్మయం చెందుతున్నారు. అంతేకాకుండా మేఘాల అందాలను,సూర్యుని కాంతి కిరణాలను సెల్ కెమెరాలతో బంధిస్తూ ఆ అందాలను సెల్ఫీలు తీసుకుంటూ పర్యాటకులు ఎంతో ఎంజాయ్ చేసారు.వేకువజామునే వంజంగి కొండపైకి చేరుకుంటేనే మేఘాలతో పాటు సూర్యడు ఉదయించే సమయంలో ఆకాశం పసుపు పచ్చగా మారడంతో పాటు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ పర్యాటకుల మనస్సు దోచుకూంటూ వారిని కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు వింత అనుభూతి పొందుతూ మళ్లీమళ్లీ రావాలంటూ వారి అభిప్రాయాలను ఎంతో సంతోషంగా తెలియజేస్తున్నారు. వంజంగి మేఘాల కొండపై మేఘాలు విడిచినా ఆ



ప్రదేశంలో కనిపించే కొండలు దీవులు మాదిరిగా కనిపిస్తూ పర్యాటకులను మరింత కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండను ఆదివారం ఒక్క రోజే వేలాది మంది తరలివచ్చారు.రెండవ శనివారంతో పాటు ఆదివారంకలిసి రావడంతో వంజంగి మేఘాల కొండను తిలకించడానికి పర్యాటకులుపోటెత్తారు.దీంతో వంజంగి రహదారి అంతా వాహనాలు రాకపోకలతో కిక్కిరిసిపోయింది. అంతేకాకుండా పర్యాటకుల తాకిడి ఎక్కువ కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న టిఫిన్,భోజన హోటల్స్ రద్దీగా మారాయి.ఇదిలా ఉండగా మరో పర్యాటక ప్రదేశం అయిన జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని తిలకించడానికి పర్యాటకులు ఆదివారం పోటెత్తారు.రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు కొత్తపల్లి జలపాతం చూసేందుకు బారులు తీరడంతో జి.మాడుగు-చింతపల్లి ప్రధాన రహదారి వాహనాలతో రద్దీగా మారింది.పర్యాటలకు కొత్తపల్లి జలపాతం సందర్శించడానికి ఆదివారం ఒక్క రోజే 2వేల మంది పర్యాటకులు రికార్డు స్థాయిలో రావడం గమనార్హం. కొత్తపల్లి జలపాతం ప్రదేశంలో ఏ మూల చూసినా పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉన్న అన్ని పర్యాటక ప్రదేశాలు పర్యాటకులతో కిక్కిరిసిపోయి రద్దీగా ఉన్నాయి. దీంతో అల్లూరి జిల్లా ఏజెన్సీ అంతా పర్యాటకులతో సందడిగా మారింది.

# నేడు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ప్రసాదం

పాడేరు, నవంబర్ 13,ప్రభాతవార్త

కార్తీక మాసం 3వ సోమవారం సందర్భంగా అయ్యప్పస్వామి మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో భిక్ష ప్రసాద కార్యక్రమం ఆలయం తరపున పాడేరు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి శివరాత్రి నాగేశ్వరరావు దంపతులు సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా అయ్యప్పమాలధారణ చేసిన అయ్యప్ప స్వాములు హాజరై ప్రసాదం స్వీకరించాలని ధర్మకర్త సింహాచలంనాయుడు కోరారు.

# బెంగుళూరు కాఫీ బోర్డు సమావేశానికి అరకు ఎంపి మాధవి



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

రెండురోజులపాటు బెంగుళూరులో జరగనున్న కేంద్రకాఫీబోర్డు సమావేశంలో పాల్గొనేందుకు కేంద్రకాఫీబోర్డుసభ్యురాలైన అరకుఎంపి గొడ్డేటిమాధవి ఆదివారం పయనమైవెళ్లారు. అరకుఎంపి గొడ్డేటిమాధవి ఇటీవల కేంద్రకాఫీబోర్డు సభ్యురాలుగా నియమితులైన విషయం విధితమే. ఈమె కాఫీబోర్డుసభ్యురాలుగా నియమింపబడిన నుండి పలుచోట్లగల కాఫీబోర్డు కార్యాలయాలను సందర్శించి సిబ్బందికి తగుసూచనలు, సలహాలు అందించడంతో పాటు అరకుకాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చేందుకు తనవంతు కృషిచేస్తానని, అలాగే కాఫీరైతులకు గిట్టుబాటుధర అందించడానికి కృషిచేస్తానని తెలిపిన సంగతి విధితమే. ఇందులోభాగంగానే బెంగుళూరులో కాఫీబోర్డు సమావేశానికి బయలుదేరి వెళ్లారు. కాగా ఈ రెండురోజులు ఎంపి ప్రజలకు అందుబాటులో ఉండబోరని ఎంపి కార్యాలయవర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి.

# 'అంగనవాడీ' భవన సమస్యకు ఎంపిపి 'చెక్'

## రోజుల తరబడి సాగుతున్న స్థలవివాదం పరిష్కారం



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

రోజులతరబడి సాగుతున్న ఓ స్థలవివాదం స్వయానా ఎంపిపి కలుగుజేసుకోవడంతో పరిష్కారమైన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మంప పంచాయితీ, గంగవరంలో ఇటీవల అంగనవాడిభవన నిర్మాణానికి అధికారులు నిధులు మంజూరుచేయడం జరిగింది. అయితే ఆ భవనాన్ని తమవీధిలో నిర్మించాలని ఒకవర్గం, కాదు తమవీధిలోనే నిర్మిస్తే అందరికీ అందుబాటులో ఉంటుందని మరొకవర్గం డిమాండ్‌చేయడంతో అంగనవాడి భవన నిర్మాణం, స్థలం ఎంపిక సమస్యగా పరిణమించాయి. గ్రామానికి స్వయానా సిడిపిఓ విజయకుమారి కూడా వెళ్లి సమస్య పరిష్కారానికి తనవంతు కృషిచేసారు. రోజులు గడుస్తున్నాసరే స్థలసమస్య పరిష్కారం కాలేదు. దీనితో స్వయానా ఎంపిపి బడుగురమేష్ రంగంలోనికిదిగి ఆదివారం గ్రామసభ నిర్వహించి ఇరువర్గాలను ఒకతాటిపైకి తెచ్చి అందరికీ ఆమోదయేగ్యమైన స్థలాన్ని ఎంపికచేసారు. దీనితో రోజులతరబడిసాగుతున్న ఈ అంగనవాడిభవన నిర్మాణసమస్య పరిష్కారమైంది. దీనితో ఎంపిపి చొరవపట్ల పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విఆర్వో, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పరవాడపాలెంలో డ్రైనేజీ రగడ

## డ్రైనేజీ కాలువలు కట్టి తీరుతాం : సర్పంచ్ బలిజ మంగముసిలినాయుడు స్పష్టం



కశింకోట, నవంబర్ 13,ప్రభాతవార్త

మండలంలోని పరవాడనాలెం గ్రామంలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రాజకీయరంగు పులుముకుంది. స్థానిక సర్పంచ్ బలిజమంగ ముసిలినాయుడు డ్రైనేజి కాలువలు కట్టితీరతాం అని నొక్కి వక్కాణించగా టీడీపికి చెందిన గొంతిన లోవఅప్పారావు తదితరులు



వద్దని వ్యతిరేకిస్తున్నారు. డ్రైనేజీ కాలువలు వలన దోమలు ఎక్కువయి రోగాలుపాలవతామని లోవఅప్పారావు మరికొందరు వ్యతిరేకించగా మరికొందరు వాడకం నీరు బయటికి పోలేదని కనీసం స్నానం చేసిన నీరు కూడా బయటికి పోలేదని, ఇంకుడు గుంతలు, బకెట్లు పెట్టి నీరు అదుపు చేసుకుంటున్నామని మరికొందరు వాపోతున్నారు. డ్రైనేజి కాలువలు వలన గ్రామంలో మురుగునీరు బయటికి పోయి గ్రామం స్వచ్చతగా ఉంటుందని సర్పంచ్, సర్పంచ్ వర్గీయులు వాదించగా, గొంతిన లోవఅప్పారావు మరికొంత మంది అస్సలు పంచాయితీ తీర్మానం, నోటీసులు ఇవ్వకుండా లేకుండా వీది రోడ్డు పక్కన గల మెట్లు చిన్నచిన్న గోడలును తొలగించడం ఎంత వరకు సబుబు అని వ్యతిరేకిస్తున్నారు. గ్రామ ప్రజలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో డ్రైనేజి కాలువలు నిర్మిస్తామని సర్పంచ్ బలిజ మంగముసిలినాయుడు చెబుతున్నారు. పంచాయితీ తీర్మానంతోనే కాలువలు నిర్మిస్తామని చెప్పారు. ఒక్కరికి ప్రహరీ గోడ అడ్డు వస్తుందని అబివృద్ది పనులకు ఆటంకం కల్గిస్తున్నారని సర్పంచ్ ఆరోపించారు.

# పేటలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



పాయకరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ శాఖాగ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ అధికారి వామాలలక్ష్మణరావు, కమిటీసభ్యుల ఆధ్వర్యంలో పాఠకుల సమక్షంలో ఈనెల 14వ తేదీనుండి 20వ తేదీ వరకూ జరగనున్న 55వ గ్రంథాలయవారోత్సవాలకు సంభందించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి వామాల మాట్లాడుతూ జరగనున్న గ్రంథాలయవారోత్సవాల కార్యక్రమాలలో విద్యార్థులు, గ్రామప్రజలు అంతా పాల్గొనలసిందిగా కోరారు. విద్యార్థినీ, విద్యార్థులకు అనేక అంశాలపై పోటీలు జరగనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొన్నవారికి 20వతేదీన బహుమతుల ప్రధానం జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో దాడికన్నారావు, మూర్తి, రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భగవాన్ సత్యసాయి భజన మండలి కార్యక్రమం



పాయకరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

పాయకరావుపేట రాజాబాబు గృహంవద్ద ఆదివారం భగవాన్ సత్యసాయి భజనమండలి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. 97పాటల భజనకార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు సాయి భక్తులకు పేదలకు నారాయణసేవ జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ యాజ్ఞవల్క్యశర్మ, రమణరాజు, చిట్టిబాబు, శివరామకృష్ణ, సాయికుమార్, జగన్నాధరావు, సుబ్బారావు, రమేష్, పుట్టపర్తి విద్యార్శి ఎం నాగశివ తదితరులు పాల్గొన్నారు.

# కంటివైద్యులు శివరాజప్రసాద్‌కు సత్కారం



పాయకరావుపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

పాయకరావుపేట హైమాకంటివైద్యనిపుణులు డాక్టర్ శివరాజప్రసాద్‌కు ఆదివారం గురు ఆధ్యాత్మికపీఠం గురు ఉటాభవానీ చేతుల మీదుగా షీల్డుబహూకరించి సత్కరించారు. కరోనా కష్టసమయంలో విశిష్టమైన సేవలు అందించిన వైద్యసిబ్బంది అలాగే పోలీసులకు గతరెండేళ్ళగా గురు ఉటాభవానీ సన్మాన కార్యక్రమాలు వరుసగా చేపట్టారు. ఈఏడాది ఇప్పటివరకూ 554మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి ఇందుకు సంభందించిన సౌకర్యాల కల్పనలో విశేషంగా కృషిచేసిన కంటివైద్యనిపుణులు శివరాజప్రసాద్ సేవలకు సెల్యూట్ అంటూ గురు ఉటాభవానీ అభినందించారు. నిస్వార్థంతో సేవలు అందించిన డాక్టర్ శివరాజప్రసాద్ కుటుంభం బాగుండాలని ఆకాంక్షిస్తూ ఆరుద్రనక్షత్రం శివకళ్యాణం పురస్కరించుకుని గోత్రనామార్చనలతో ప్రత్యేక పూజలు ఆచరించారు.

# కృత్రిమ మేధా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం అవసరం



పాయకరావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త

కృత్రిమరవాణా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా నేడు ట్రాఫిక్‌ను మెరుగుపరచి ప్రమాదాలు నివారించవచ్చునని కేంద్రరహదారిపరిశోధనా సంస్థ ట్రాఫిక్ అలాగే రవాణాప్రణాళిక విశ్రాంతి విభాగాధిపతి వ్యవస్థాపకసభ్యులు ఇన్సు ట్యూట్‌ఆఫ్ అర్బన్ ట్రాన్సుఫోర్టు జీవితసభ్యులు డాక్టర్ టిఎస్ రెడ్డి తెలిపారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుభందసంస్థ స్పేసెస్ డిగ్రీకళాశాలనందు విద్యార్థులకు కృత్రిమ మేధారవాణా వ్యవస్థను మెరుగుపరచడం ఎలా అన్న అంశంపై జరిగిన అవగాహనా సదస్సునందు ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సాంకేతికతను ఉపయోగించి రవాణావ్యవస్థను కృత్రిమమేధావ్యవస్థతో ఆధునీకకరించడం ద్వారా ప్రమాదనివారణ సాధ్యపడుతుందని పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఆలస్యపు ప్రయాణాలు అధిగమించుట ట్రాఫిక్‌జామ్ నివారణ వేగ నియంత్రణ వాహన కాలుష్యనివారణ వంటివి సాధ్యపడతాయన్నారు. విదేశాల్లో వారి అభివృద్దికారణం వారి ఉత్తమ రవాణావ్యవస్థ అలాగే నిర్వహణా విధానాలుగా తెలిపారు. విద్యార్థులకు ఏర్పడిన పలుసందేహాలను నివృత్తిచేసారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ యాజమాన్యం నరసింహారావు, డైరెక్టర్ హెచ్ఆర్ డాక్టర్ బంగార్రాజు, ప్రిన్సిఫాల్ డాక్టర్ కెవీరాజు, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భాగవతులు సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరిస్తాం



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

నక్కపల్లిలో శ్రీభాగవతుల చాత్తాద శ్రీవైష్ణవ సేవాసంఘం అలాగే అర్చక పురోహిత చాత్తాద శ్రీవైష్ణవ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గసమావేశం జరిగింది. ఈ సమావేశంలో చాత్తాద శ్రీవైష్ణవ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తొండగీతాంజలి నారాయణమూర్తి పాల్గొన్నారు. భాగవతులు తమ సమస్యలను చైర్మన్ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసి పరిష్కరిస్థామని డైరెక్టర్ గీతాంజలి తెలియచేసినట్లు తెలిపారు. తిరుపతిరాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్చకపురోహిత చాత్తాద శ్రీవైష్ణవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి భాస్కరరావు, ఉపాధ్యక్షులు కోనేటిమంగ, కోశాధికారి శ్రీరంగం సత్యనారాయణమూర్తి, సన్నిది ఈశ్వరరావు, సభ్యులు మాదాపూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

నక్కపల్లి శాఖాగ్రంథాలయంలో ఈనెల 14నుండి 20వ తేదీ వరకూ 55వ గ్రంథాలయ వారోత్సవాలు జరగనున్నట్లు గ్రంథాలయాధికారి జిగోవిందేశ్వరరావు ఆదివారం తెలియచేసారు. 14వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కానునున్నట్టు తెలిపారు. స్వర్గీయప్రధాని పండిత జవహర్‌లాల్‌నెహ్రూ జన్మదిన వేడుకలు, 15న మంగళవారం ఉదయం 9 గంటలకు పుస్తకప్రదర్శన వ్యాసరచన పోటీలు 6,7,8 తరగతులకు మీగ్రామం గురించి తెలిసిన విషయాలు, 9,10 తరగతులకు పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం నివారణ, 16 బుధవారం ఉదయం 10 గంటలకు వివిధపాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పాటలు నిర్వహించడం, 6,7,8 తరగతులకు గ్రామీణ వాతావరణం, 9,10 తరగతులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌ల సరిహద్దుల నమూనా, 17 గురువారం ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీకళాశాల విద్యార్థులకు కబడ్డీపోటీలు, 18 శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక విద్యార్థులతో హాకీపోటీలు, 19 ఉదయం 10 గంటలకు మహిళా దినోత్సవం స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి మహిళలకు ముగ్గుల పోటీలు 20వ తేదీ ఆదివారం ఉదయం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహణ, భగవద్గీత, భక్తియోగం అలాగే గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం జరగనున్నట్లు గ్రంథాలయాధికారి జిగోవిందేశ్వరరావు తెలియజేశారు.

# గ్రంథాలయ వారోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించనున్న 55వ జాతీయగ్రంథాలయ వారోత్స వాలకు ఏర్పాట్లుపూర్తిచేసినట్టు గ్రంథాలయాధికారి కెజనార్ధన్ తెలిపారు. దీనికి సంభందించిన కరపత్రాలు పోస్టర్‌లను కమిటీసభ్యుల సమక్షంలో ఆయన విడుదలచేసారు. ఆదివారం చినదొడ్డిగల్లులో ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేవిధంగా ఇంటింటికీ తిరిగి కమిటీసభ్యుల సహకారంతో కరప త్రాలను పంపిణీచేసి వారం రోజుల పాటు నిర్వహించే ఈవేడుకల్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. జిల్లాగ్రంథాలయ చైర్‌పర్సన్ కొండారమాదేవి ఈ ఏడాది ఘనంగా ప్రతి గ్రంథాలయంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత సంతరించుకుందని జనార్ధన్ తెలిపారు. ఈనెల 14న బాలల దినోత్సవం నెహ్రూ జన్మదినోత్సం 15న పుస్తకప్రదర్శ న 16న గ్రంథాలయ ఉద్యమకారులు స్వాతంత్ర సమరయోదులకు నివాళులు వారిసేవలపై ప్రసంగాలు 17న చిత్రలేఖనం, వ్యాసరచన క్విజ్‌పోటీలు 18న క్రీడలు, 19న మహిళా దినోత్సవం 20న ముగింపు వేడుకలు ఉంటాయని జనార్ధన్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు సిహెచ్‌సతీష్‌రాజు, నూకరాజు, అప్పలరాజు, హరీష్‌లతో పాటు సిబ్బంది రమణమ్మ పలువురు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన

**మాడుగుల నవంబర్ 13 ప్రభాతవార్త**



మాడుగుల మండలం విజే పురం వద్ద గల శ్రీ పట్టాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ఆర్య వైశ్యుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. కింతలిఐక్యత, కింతలి గాదిరాయి వాసవి క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్తీక సమారాధన కార్యక్రమంలో సుమారు 600 మంది ప్రతినిధులు కుటుంబాలతో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటలు పాటలతో సరదాగా గడపగా వనితలు భక్తి పాటలు పాడుతూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంక్షేమానికి తీసుకుంటున్న కార్యక్రమా ల గురించి చర్చించారు. ప్రతి ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆర్య వైశ్యులలో ఐక్యత పెరగగలదని తద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపట్టవచ్చని పలువురు ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన ఆటలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు పుట్ట మోహన్‌రావు, శ్రీనాథ్ కన్నయ్య శెట్టి, జోన్ చైర్మన్ అనప గడ్డి హరిబాబు, మేడిశెట్టి రమేష్, పుట్ట పైడిరాజు, అనపగడ్డి చిన్నయ్యలు, పుట్టా ప్రకాష్, రావాల సతీష్, తవ్వ పద్మనాభం, వాసు, అనపగడ్డి శేఖర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి యోగ పోటీలు

**చోడవరం నవంబర్ 13 ప్రభాతవార్త**



గత రెండు రోజులుగా చోడవరం ఉషోదయ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 35వ యోగాసన ఛాంపియన్ షిప్ 2022 పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ముగింపు సభలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ మనల్ని మనం తెలుసుకోవడమే యోగ యొక్క అంతిమ లక్ష్యం అన్నారు. నిత్యం యోగా, ధ్యాన సాధనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మారుతున్న పరిస్థితులవల్ల యాంత్రిక జీవనంలో కోపాలు, ద్వేషాలు అధికమవుతుండడం ఆందోళనకరమన్నారు. ఏకాగ్రత, నిర్మలమైన మనస్సుతో, ఆచరణీయమైన జీవనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. యోగ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ధర్మశ్రీ చేతుల మీదుగా బహుమతులును అందచేశారు. ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్ ప్రతినిధులు ఉషోదయ కళాశాల ప్రిన్సిపల్ రమణాజీ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. చోడవరం పతాంజలి యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగా శిక్షణ కేంద్రం అధ్యక్షుడు వసుమర్తి అశోక్ యోగ గురువు పుల్లేటి సతీష్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు ఈ పోటీల్లో పాల్గొని వివిధ రకాల భంగిమలు ప్రదర్శించి సభికులను ఆకట్టుకున్నారు. పోటీలు నిర్వహణకు వసతి కల్పించిన ఉషోదయ విద్యా సంస్థలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బండిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**యలమంచిలి, నవంబర్ 11 ప్రభాతవార్త**



యలమంచిలి మండలంలో మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బండిమాంబ అమ్మవారి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామంలో వీధులన్నీ విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించి చూపరులను ఆకట్టుకునేలా భారీ బొమ్మల సెట్టింగులను ఏర్పాటు చేశారు. అమ్మవారిని అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి బి.గోవింద్, జెడ్పిటిసి ఎస్.సంధ్యారాణి, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పి.రమాకుమారి, గ్రామ సర్పంచ్ భజంత్రీల లక్ష్మి, ఎంపిటిసి ఎన్.దేముడమ్మ, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము, వైసిపి యలమంచిలి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కె.త్రినాధ్, బి.ఎర్రయ్య దొర, ప్రతాప్ బాబులతో పాటుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ ఎస్సై కె.సన్ని బాబు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## గిరిజన హక్కులు చట్టాలు కాపాడుకోవాలి

### జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర -ఘనంగా బిర్సా ముండ జయంతి

**పాడేరు, నవంబర్13, ప్రభాతవార్త**



గిరిజనుల హక్కులను చట్టాలను, పటిష్టంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీ పౌరుడిపై ఉందని జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర పిలుపు నిచ్చారు. ఆదివారం పాడేరు గిరిజన విద్యార్థి సంఘం (జిఎస్‌యూ) భవన ప్రాంగణంలో భగవాన్ బిర్శ ముండ జయంతి వేడుకలు జిఎస్‌యు అండ్ ఏపీ జేఏసీ సంఘాల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆంగ్లేయులు బానిస సంకెళ్ల నుండి దేశ విముక్తి కోసం పోరాడిన యావత్తు ఆదివాసీ ప్రజల ఒక్క ఆరాధ్యదైవం భగవాన్ బిర్సాముండ అన్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా డా.టి.బాబురావు నాయుడు, డా.మిగ్గిడి కిషన్, కొవ్వసి శ్రీనివాసరావు, మొడిం శ్రీనివాసరావు, పాడేరు సర్పంచ్ ఉషారాణి బాబూరావు నాయుడు జీవో నెం.3 అంశాలపై మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జీవో నెం.3 వల్ల ఆదివాసులు ప్రతి ప్రభుత్వ శాఖల్లో చాలా ఉద్యోగాలు పొందిఉన్నారన్నారు. మనకు ఉన్న హక్కులను చట్టాలను, పటిష్టంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసీ పౌరుడిపై ఉందని చెప్పారు. డా.కిషన్ మాట్లాడుగూ ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీలు విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదవాలంటే ఇష్టం, కష్టంతో చదివితేనే ఉన్నత ఉద్యోగాలు వస్తాయని ఆదివాసీ విద్య విధానంలో మెరుగుపర్చుకుని, డిగ్రీ చదివాక ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ, వేరు వేరు రాష్ట్రాలుగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో చదవాలని చెప్పారు. ఐఎస్, ఐపిఎస్ ఉన్నత విద్యను అభ్యసించి కీర్తిప్రతిష్టలు నెరవేర్చాలి. కొవ్వసి శ్రీనివాసరావు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత జీవోలు ఎలా తయారు చెయ్యాలి, అలానే ఆదివాసీ ప్రాంతంలో షెడ్యూల్డ్ ఏరియాలో జీవో నెం.3 ఆధారంగా ప్రాంత వాసులతో ఉద్యోగాలు కల్పించాలని చట్టాలు, హక్కులును కల్పించాలని పేర్కొన్నారు. మన విద్యార్థులకు హక్కులు చట్టాలు, జీవోలపై సంపూర్ణంగా నేర్చుకోవాలి. మన ఆదివాసీలు స్వతంత్ర సమరయోధులు ఆశయాలను, స్పూర్తి, చరిత్రను తెలుసుకోవడం మన కర్తవ్యమని ఈ కార్యక్రమంలో రేగం సూర్యనారాయణ, రామారావు దొర, కీల్లు గంగన పడాల్, ఎస్.గంగరాజు, శ్రీనువసుపడాల్, ఎమ్.రాజు బాబు, ఎమ్.శాంతి, సర్పంచ్, సింహాచలం సింగర్, కుమారి, పి.రాజారావు, ఎస్.సింహాచలం, కె.సురేష్, సుమన్, కిశోర్ మాధవ్, ఎస్.శాంతి కుమారీ, ప్రభ, సురేష్, అప్పలరాజు, ఈశ్వరి కృష్ణవేణీ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కి గజమాలతో ఘన స్వాగతం

**ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త**



విజయనగరం పర్యటనలో భాగంగా ఆదివారం ఆనందపురం కూడలిలో జనసేన నాయకులు పవన్ కళ్యాణ్‌కు గజమాలతో ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ ఆనందపురం వస్తారని సమాచారంతో నాయకులు, సైనికులు, వీర మహిళలు, అభిమానులు, అధికసంఖ్యలో ఉదయం 8 గంటలకే చేరుకున్నారు. ఆనందపురం కూడలిలో భారీ జనసమూహం ఏర్పడడంతో పోలీసులు పవన్ కళ్యాణ్ వచ్చేవరకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేశారు. సుమారు తొమ్మిదిన్నర సమయంలో పవన్ కళ్యాణ్ రావడంతో క్రేన్‌తో ఏర్పాటు చేసిన గజమాలను పవన్ కళ్యాణ్‌కు వేసి మహిళలు అభిమానులు పూలు జల్లి స్వాగతం పలికారు. ఆనందపురం నాయకుల అభ్యర్థుల మేరకు ఐదు నిమిషాల సమయం కేటాయించి అందరికీ అభివాదం చేస్తూ విజయనగరం బయలుదేరారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శాకరి శ్రీనుబాబు, మజ్జి. శ్రీనివాసరావు, డాక్టర్ పిన్నింటి. సన్యాసిరావు, రౌతు నాగరాజు, తమ్మిన అప్పలరాజు, దుక్క. వెంకటరావు, పరిమి. భువనేశ్వరి, టెడ్లపు .నర్సింగరావు తాడివాడ శివకృష్ణ, మీసాలు నాగేశ్వరరావు, బాలు, బొడ్డాపు గోవిందు, మహిళలు, నాయకులు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయిని జ్యోతిర్మయి అమ్మవారిని కలిసిన జికెవీధి అర్చక కమిటీ సభ్యులు

**గూడెంకొత్తవీధి నవంబర్ 13 ప్రభాతవార్త**



తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య గాయకురాలు కొండవీటి జ్యోతిర్మయి అమ్మవారిని జికెవీధి మండలం గిరిజన అర్చకుల సంక్షేమ సేవా సంఘం కమిటీ సభ్యులు ఆదివారం చింతపల్లి మండలం తాజంగి గ్రామంలో ప్రత్యేకంగా కలవడం జరిగింది. కొండవీటి జ్యోతిర్మయి అమ్మవారు అడవితల్లి హారతి పూజ కార్యక్రమం 8న తాజంగి గ్రామంలో నిర్వహించారు. అనంతరం, హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని పది రోజులు పాటు చింతపల్లి, జికెవీధి, జి.మాడుగుల మండలాలలోని పలు గ్రామాలలో పర్యటించి ఆధ్యాత్మిక, సంకీర్తనపై భక్తులకు పలు సూచనలు చేశారు. ఆదివారం తిరుపతికి తిరుగు ప్రయాణం అవుతున్న సందర్భంగా జికెవీధి గిరిజన అర్చకుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు ఒండ్రగి సత్యనారాయణ, కోశాధికారి బురిడీ నాగరాజు, రాచపనుకు గ్రామం గురు జ్యోతిర్మయి సేవా సభ్యులు కొరాబు బాలబాబు, అర్చకులు సలిమితి శేఖర్, రీమెల పరమేష్ పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెదేపా జెండాను ఎగురవేయడానికి కార్యకర్తలు కృషి చేయాలి

**చింతపల్లి, నవంబరు13 ప్రభాతవార్త**



తెలుగుదేశం జెండాను పాడేరు నియోజకవర్గంలో ఎగరవేయడానికి కార్యకర్తలందరూ కృషిచేయాలని తెలుగు దేశం సీనియర్ నాయకులు కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు అన్నారు. చింతపల్లి మండలం ఎర్ర బొమ్మల గ్రామంలో గ్రామకమిటి అద్యక్షడు బాకురు ఈశ్వరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన లక్షణరావు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయడమే ఏజెండాగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైకాపా చేస్తున్న తప్పుల్ని గమనించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. త్వరలో నారా లోకేష్ రాష్ట్రమంతా పాదయాత్ర చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను కార్యకర్తలు గుర్తించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపర్చటానికి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్తా చంద్రకళ, లకేచిన్నబ్బాయి, జర్తా రామరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం... తల్లీ, బిడ్డ క్షేమం

**చింతపల్లి నవంబరు 13ప్రభాతవార్త**



చింతపల్లి మండలం యర్రబొమ్మలు పంచాయితీ పెద్దూరు గ్రామంలో వంతలకుమారి 21కి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో చింతపల్లిలో ఉన్న 108 వాహనానికి సమాచారం తెలపడంతో హుటాహుటిన సిబ్బంది గ్రామానికి చేరుకొని గర్భిణుని తీసుకుని ఆసుపత్రికి బయలుదేరారు. మార్గమధ్యంలో ఆమెకు పురిటి నొప్పులు అధికమవడంతో 108 వాహనాన్ని రోడ్డు ప్రక్కన ఆపి సిబ్బంది సుఖ ప్రసవం చేశారు. ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సిబ్బంది ఇఎంటి రాజు, పైలట్ వరప్రసాద్, ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి...

**చింతపల్లి నవంబరు 13 ప్రభాతవార్త**

చింతపల్లి మండలం కేంద్రంలో 5 రోజుల నుండి మంచి నీటి కుళాయిలు రాక ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కుంటున్నారు. రక్షిత మంచినీటి విభాగం వారి నిర్లక్ష్యం కారణం వలన కుళాయిలు రాక తీవ్ర ఇబ్బందులు గురువుతున్నామని పలువురు తెలిపారు. మోటారు పంపు సెట్టులు పాడైపోయినా సకాలంలో చర్యలు తీసుకొకపోవడం వలన ప్రజలు మంచినీటి కోసము ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కోనవానిపాలెంలో బంగారం చోరీ

**ఎస్.రాయవరం, నవంబర్13, ప్రభాతవార్త**



మండలంలోని మేజర్ పంచాయితీ తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలో బంగారం చోరీ జరిగింది. ఆదివారం ఉదయం సుమారు పది, పదకొండు గంటల సమయంలో కొర్రా శివ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారం చోరికి పాల్పడినట్లు ఫిర్యాదుదారుడు శివ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ చోరీలో నక్లెస్, చంపశరాలు, రెండు జతల చెవిదిద్దులు, నాలుగు ఉంగరాలు, బ్రాస్‌లెట్ లను చోరీకి గురయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో శ్రావణ శుక్రవారం వ్రతం నాడు ఇదే ఇంట్లో 24 వేలు చోరీకి గురయినట్లు బాధితుడు తెలిపాడు. రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీంను, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. క్రైం స్పాట్ అనకాపల్లి జిల్లా డివిజన్ అధికారి త్రివేణి, నర్సీపట్నం సబ్ డివిజన్ ఇన్‌ఛార్జ్ కె.శ్రీనివాసరావులు ఘటన స్థలిలో ఆధారాలను సేకరించారు. యస్ రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేవి మారథాన్‌లో కేజీబివి విద్యార్థులు

**ఆనందపురం, నవంబర్ 14, ప్రభాతవార్త**



విశాఖలో జరిగిన తూర్పు నౌకాదళ్ కామెంట్స్ నేవీ మారుద్దాం విన్యాసాలలో ఆనందపురం కేజీబీవీ విద్యార్థులు పాల్గొని పలు ప్రదర్శనలు ఇచ్చారు. నేవీ కమాండ్స్ విన్యాసాలు భాగంగా భీమునిపట్నం కేజీబీవీ విద్యార్థులు 20, ఆనందపురం 15 మంది, పద్మనాభం నుండి 15 మంది మొత్తం 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన పరుగు పందెంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు అంశాలలో 5కే రన్నర్‌లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోతో పాటు టీ షర్టులు అందించారు. నేవీ మారథాన్ లో పాల్గొనడానికి అవకాశం కల్పించిన ఏపీసి శ్రీనివాసరావుకు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి చంద్రక విద్యార్థులు అభినందనలు తెలిపారు

## విద్యతో పాటు క్రీడల్లో కూడా యువత ముందుండాలి

### ఏపీ టార్గెట్ బాల్ చాంపియన్‌షిప్ ముగింపు వేడుకల్లో

### ఆరిలోవ ఎస్.ఐ. బి.అనిల్‌కుమార్

**ఆరిలోవ, నవంబర్ 13, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ టార్గెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ఉపకార సేవా సంస్థ అధినేత కంచర్ల అచ్యుతరావు కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని ప్రోత్స కాలను అందజేశారు. రెండు రోజుల పాటు జరిగిన టార్గెట్ బాల్ పోటీల్లో రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి బాలికలు బాలురు విభాగాల్లో విశాఖ జిల్లాకు చెందిన వారు ప్రథమ స్థానంలో నిలిచిన వారికి ఆరిలోవ ఎస్.ఐ. అనిల్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం స్పోర్ట్స్ నిర్వహణకు రూ. 50వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా చాలా ప్రాముఖ్యమని చిన్నతనం నుండి క్రీడల ప్రోత్స హించినట్లయితే క్రమశక్షణతో పాటు విద్యాబుద్దులు సక్రమమైన మార్గంలో నడుస్తారాని, ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి, మద్యపానం వంటి చెడు అలవాట్లకు అలవాడుపడుతున్న యువతరం మత్తు బానిసలు కాకుండా క్రీడలు క్రమశిక్షణ గల జీవితాన్ని ప్రారంభించడానికి దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇంచార్జు మద్దిల రాజశేఖర్, పొట్టి అప్పారావు, సిద్దు,జిల్లా కార్యదర్శి సందీప్, సుధీర్, యాష్మ సాయి, పైలా రామారావు తదితరులు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ టార్గెట్ బాల్ అసోషియేషన్ అధ్యక్షులుగా కంచర్ల అచ్యుతరావు**

ఉపకార సేవ సంస్థ అధినేత అచ్యుతరావును ఆంధ్రప్రదేశ్ టార్గెట్ బాల్ అసోషియేషన్ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం సురేష్‌కుమార్ తెలిపారు. రెండు రోజులుగా జరిగిన టార్గెట్ బాల్ పోటీలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన అచ్యుతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**అనంతగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త**

అనంతగిరి మండల కేంద్రంలో సోమవారం సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆశా కిరణ్ ప్రత్యామ్నాయ పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని సమిద సంస్థ కార్యదర్శి దొడ్డి వీరభద్రరావు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య శిబిరానికి హాజరు కావాలని తెలిపారు.

## కోలాటాన్ని పరిశీలిస్తున్న మేనేజర్

**మాడుగుల నవంబర్ 13 ప్రభాతవార్త**



టీటీడీ శ్రీవారి సన్నిధిలో ఈ నెల 26, 27తేదీలలో నిర్వహించనున్న మాడుగుల శ్రీ కృష్ణ కోలాటం బృందం కోలాట ప్రదర్శనలను ఆదివారం టీటీడీ కోలాటాల మేనేజర్, దొడ్డి రామారావు, ధనలక్ష్మిలు పరిశీలించి తగు సూచనలు చేశారు. స్థానిక శ్రీకృష్ణ అకాడమీ కోచ్ శ్రీదేవికి పలు సూచనలు ఇస్తూ ప్రతి సభ్యురాలు క్రమశిక్షణతో ప్రదర్శన చేయాలని కోరారు.

## విజయవంతమైన వైద్య శిబిరం

**మాడుగుల నవంబర్ 13 ప్రభాతవార్త**



మోడల్ మండలం కేజపురం గ్రామంలో విశాఖ చెందిన ఓమ్ని ఆర్కే ఆసుపత్రి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ తేజస్విని డాక్టర్ కన్నమనాయుడు వారి సిబ్బంది ఈ శిబిరంలో 225 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఓమ్ని ఆర్కే ప్రతినిధులు చక్రధర్ వినయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, సహకార సంఘ అధ్యక్షుడు కాళ్ల రాము, కేజీపురం వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆర్ రామకొండలరావు, కన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఓమ్ని ఆర్కే ఆసుపత్రి వారు గ్రామంలో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కిండంగిలో మెగా వైద్యశిబిరం విజయవంతం

**పాడేరు, నవంబర్13, ప్రభాతవార్త**



మానవ హక్కుల మిషన్ నార్త్ ఆంధ్ర డివిజన్, కిమ్స్ ఐకాన్ స్పెషలిస్ట్ డాక్టర్స్‌తో సంయుక్తంగా పాడేరు మండలం కిండంగి పంచాయితీ కేంద్రంలో మెగా మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు సుగర్, బి.పి, ఇ.సి.జి, 2డి ఈకో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానవ హక్కుల మిషన్ ఉత్తరాంధ్ర డివిజన్ ప్రెసిడెంట్ డి.టి.వి.ఎన్. స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కిండంగి సర్పంచ్ శ్రీలక్ష్మి విశ్వనాథ్, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ బొర్ర నాగరాజు, కంగు అప్పారావు పాల్గొని నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్విని చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఉత్తరాంధ్ర డివిజన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఏ.వి.ఎస్.లత, డాక్టర్ సి.హెచ్.ఎన్ మూర్తి, వెల్ఫేర్ సెక్రెటరీ మల్లికార్జున్, ముత్యాలమ్మ పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి జిల్లా ప్రెసిడెంట్ చల్లంగి, సూర్యనారాయణ, వైస్ ప్రెసెడెంట్ రిమెల ధారాలమ్మ, బి.దేవుడు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సూర్యకళ, వెల్ఫేర్ సెక్రెటరీ రవణమ్మ, కొప్పూరి హనుమంతు, జిల్లా నెంబర్లు లక్ష్మీకాంతమ్మ, కొవ్వూరి లావరాజు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్

**పాడేరు, నవంబర్13, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడులో తెలుగుదేశం పార్టీ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు వేయడాని నిరసనగా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చ్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరచాకపాలనా సాగుతుందని తెలుగు జాతిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహనీయుడు ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు వేసిన వారిపై వైసిపి ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఎన్టీఆర్‌కి ఎన్నో అవమానాలు జరిగాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ కోశాధికారి బకూరు వెంకటరమణ రాజు, టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ, తెలుగు యువత నాయకులు కర్జ అచ్చిబాబు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు ఐటీడీపి కో కన్వీనర్ ఉబ్బెటి శివ సాగర్, గూడ వైస్ ప్రెసిడెంట్ పూజారి రాంబాబు, వార్డు మెంబర్ కిలో రాంబాబు, మురళి, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలి

### అన్ని డివిజన్ కేంద్రాలలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు ప్రతిష్ట చేయాలి: గడుతూరి రాంగోపాల్

**గూడెంకొత్తవీధి నవంబర్ 13 ప్రభాతవార్త**



స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 15న ప్రతి ఏడాది జనజాతీయ గౌరవ దివాస్ జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం గత ఏడాది నిర్ణయించింది. బ్రిటిష్ సామ్రాజ్యంపై దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన స్వాతంత్ర సమరయోధులు చేసిన పోరాటాలు వారి త్యాగలు మరొకసారి మనందరం గుర్తు చేసుకునే అవకాశం లభించడం చాలా సంతోషకరమని భారతీయ ఆదివాసుల సమాఖ్య అధ్యక్షులు గడుతూరి రాంగోపాల్ అన్నారు. భగవాన్ బిరుషముండా స్వాతంత్ర పోరాటంలో ముండా ఆదివాసులను రాంచి, కుంతీ, చోట నాగపూర్ ప్రాంతాల ప్రస్తుత ఝార్ఖండ్ రాష్ట్రంలో ఏకం చేసి బ్రిటిష్ సామ్రాజ్యం పోరాటం చేసి అమరుడయ్యారు. అదేవిధంగా తెలుగుగడ్డపై అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో గిరిజన స్వాతంత్ర సమరయోధులు గాం గంటన్నరదొర, గాం మల్లుదొర బోనంగి పండు పడాల్, తగ్గి వీరయ్య, బొంకుల మోదిగాడు, గోకిరి ఎర్రేసు, సంకోజి ముక్కడు, ముట్టడం వీరయ్యదొర, కంకిపాటి ఎండుపడాల్, కంకిపాటి తట్టుపడాల్, తదితర ఇంకా అనేకమంది వీరులు బ్రిటి సామ్రాజ్యంపై పోరాడి వీరమరణం పొందారు. ఈ సందర్భంగా దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన స్వాతంత్ర సమరయోధుల రాణి గైడున్లు, కొమరం భీమ్, షాహిద్ లక్ష్మణ్ నాయక్, సిద్దు ముర్మ, తిలకు సింగ్, సియాం, తెలంగా కరియా మొదలగు వారిని మనమందరం ఎప్పుడు స్మరించుకోవాలని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మన్యం పితురీగా ప్రసిద్ధి చెందిన స్వాతంత్ర పోరాటంలో పాల్గొని అమరులైన గిరిజన స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులు పేదరికంతో జీవిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోని గిరిజన స్వాతంత్ర సమరయోధులు గాం గంటన్నదొర, గాం మల్లుదొర విగ్రహాల విశాఖపట్నం బీచ్‌రోడ్డులో అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో, అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్రీయ గిరిజన యూనివర్సిటీకి గాం మల్లు దొర పేరు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్న నిధులతో జిల్లా కేంద్రం పాడేరులో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాలకు గాంఘంటున్న దొర పేరు పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## భయబ్రాంతులకు గురి చేసిన పాము

**నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త**



నక్కపల్లి పట్టణంలోని అవ్వారి వీధిలో ఒక పాము వీధి వారిని భయబ్రాంతులకు గురి చేసింది. ఒక నేలబావులో పాములు గుర్తించారు. అంతే ఆ పాము జాతిని చూసి భయబ్రాంతులయ్యారు. ఈ పామును బావిలో నుండి తీయకపోతే ఎవరికైనా ఏ సమయంలోనైనా ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంటాదని భావించారు. వీధిలో ఉన్న యువకులు దాన్ని పట్టుకున్న ప్రయత్నం చేశారు. బావిలో నుంచి బయటికి తీసే ప్రయత్నం చేశారు. అంతే చూడగానే రక్త పొడిగా గుర్తించారు. ఈ పాము సుమారు నాలుగున్నర అడుగులు ఉంటుందని ఎవరినైనా కాటు వేస్తే శరీరంలో ఉన్న కొన్ని భాగాల నుంచి రక్తం బయటకు వచ్చి కొద్ది సమయంలోనే చనిపోతారని ఇది గుర్తించి ఈ పామును స్థానికులు చంపేశారు. ఈ పామును చూడడానికి జనాలు పెద్ద ఎత్తున వచ్చారు. చూసిన తర్వాత చర్చనీయాంశం అయింది. కాలనీకి చెందిన గుతకాల మణిదీప్ నాలుగేళ్ల బాలుడు, ఈ పామును పట్టుకుని హల్చల్ చేశాడు. అనంతరం గీత బాబ్జి, మాడెం రాజులతోపాటు పలువురు సాహసించారు.

# మన్యంలో పోటెత్తిన పర్యాటకులు




**సీతంపేట,నవంబర్ 13 ప్రభాతవార్త :**
కార్తీకమాసం సందర్భంగా ఆదివారం సీతంపేట మన్యంలో పర్యాటకుల సందడి నెలకొంది.సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలైన సున్నపుగెడ్డ,ఆడలీ వ్యూ పాయింట్,మెట్టుగూడ జలపాతాలతో పాటు ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌లో పర్యాటకులు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.పార్క్‌లో ద్రిజడి థియేటర్,హ్యాంగింగ్ బ్రిడ్జ్, షూటింగ్, బోటింగ్ వంటి సాహసోపేటమైన క్రీడలను పర్యాటకులు ఆస్వాదించారు.

# ఎలియన్స్ క్లబ్‌ను మోడల్ క్లబ్‌గా తీర్చిదిద్దాలి



**ఇచ్ఛాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త :**
స్థానిక నూతనంగా ఏర్పాటు చేసిన ఎలియన్స్ క్లబ్‌ను మోడల్ క్లబ్‌గా తీర్చిదిద్దాలని జిల్లా గవర్నర్ కడియం చిట్టి గాంధీ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. 2008 లో క్లబ్ స్థాపించి 20 దేశాల్లో విస్తరిస్తూ 2వేల క్లబ్‌లు ఏర్పాటు చేస్తూ సుమారు 30వేల మంది సభ్యులతో సేవలందిస్తున్నట్లు చెప్పారు. క్లబ్ అధ్యక్షునిగా ఎల్.నర్సింహమూర్తి, కార్యదర్శిగా తిప్పల లక్ష్మణ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఉమాశంకర్, కోశాధికారిగా సత్యమయ్య, సంయుక్త కోశాధికారిగా బుజ్జి, ఎల్.వెంకటరావు, పిఆర్‌ఓగా దక్కత గోపినాథ్‌రెడ్డి, డైరెక్టర్లుగా కె.నర్సింహమూర్తి, ప్రకాష్, సిహెచ్ వెంకటరమణ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. సుమారు 30 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సురంగిరాజా మైదానం అభివృద్ధికి సహకరిస్తున్న ప్రముఖ లలితాంబిక వస్త్ర వ్యాపారి బత్తుల వెంకటరమణకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ అధ్యక్షులు వి.ఎం.రావు, కార్యదర్శి కె.రాజేశ్వరరావు, రీజనల్ చైర్మన్ ఈశ్వర్, రాయల్ క్లబ్ ప్రెసిడెంట్ సి.హెచ్.కామేశ్వరరావు, డాక్టర్ దేవేంద్రరెడ్డి, సత్యసాయి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఎస్ సూపర్ 30పై తెలుగుదేశం పార్టీ శిక్షణలు



**సారవకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :**
తెలుగుదేశం పార్టీ కార్యాలయం (అడ్డపనస) వద్ద మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అధ్యక్షతన ఆదివారం మాజీ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జలుమూరు, సారవకోట మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ఆర్‌టిఎస్ సూపర్ 30 గురించి అవగాహన, శిక్షణా తరగతులు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రసారమయ్యే అధికారిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు ఫోన్ ద్వారా తెలియజేయు కార్యక్రమాన్ని ఆర్‌టిఎస్ సూపర్ 30 అని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ, పీరుకట్ల విఠల్, సంతోష్, జయదేవ్, స్థానిక నాయకులు చిన్ని కృష్ణంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ, జలుమూరు మండల నాయకులు, స్థానిక అంగూరు సర్పంచ్ చీడి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుగట్టు పేటలో కన్నుల పండువగా సాయినాథ్ వేడుకలు



**సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలోని చెరువుగట్టుపేటలో ఆదివారం షిరిడీసాయినాథ్ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. సాయిబాబా ఆలయం 6వ వార్షికోత్సవం సందర్భంగా పూజ్య గురుదేవులు అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో సాయి సేవకులచే రట్టిపరిమల్లి ధర్మపత్ని లక్ష్మి సమక్షంలో కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీజ్ఞానవిలక్షణానంద మాట్లాడుతూ సాయిబాబా మహిమలు అనంత కోటి భక్తవలికి ముక్తి మార్గం వైపు నడుస్తున్నారని, సాయిభక్తులు పుణ్యజన్మ పొందు తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాధా వేణుగోపాలస్వామి అర్చకులు గణపతి స్వామి, కొమర అప్పలస్వామి, ఎర్రన్నరెడ్డిసాయి, ఆదినారాయణ, అప్పయ్యసాయి, శ్రీనివాస్‌రెడ్డిసాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం, భజన కార్యక్రమం నిర్వహించారు.

# ఉచిత మెగా గుండె వైద్య శిబిరం



**నరసన్నపేట, నవంబర్ 13 ప్రభాతవార్త :**
నరసన్నపేట సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా గుండె వైద్య శిబిరంను స్థానిక పసారువీధిలో గల విజ్ఞాన్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రాగోలు జేమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో శనివారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు సాయితేజ, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ సీలం మురళీకృష్ణ, హౌస్‌సర్జన్ డాక్టర్ నమ్రత, సిబ్బంది భూసాడ శంకరరావు, పిఆర్‌ఓ నరసన్నపేట సుమారు 250 మందికి పరీక్షలు చేసి 60 మందిలో దీర్ఘకాలిక లోపాలను గుర్తించి వారికి జేమ్స్ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. అక్కడ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగానే వైద్య జరుగుతుందని తెలిపారు. ఈసీజీ, షుగర్ పరీక్ష, బీపీ పరీక్షలు చేసి సేవలందించారు. నరసన్నపేట సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు సువ్వారి మురళీధర్, పుచ్చల విశ్వేశ్వరరావు, రోణంకి కృష్ణంనాయుడు, మార్పు విజయ్‌కుమార్, ఇప్పిలి జగన్నాధం, సికిలిపల్లి ఆనందరావు, కాశిన రమేష్, తలగాపు జగ్గారావు, యాళ్ల జగ్గారావులు తెలిపారు.

# పేదల గృహాలు ప్రభుత్వమే నిర్మించాలి



**కోటబొమ్మాళి, నవంబర్13 ప్రభాతవార్త :**
ప్రభుత్వం పేదలకు మంజూరు చేసిన గృహాలను ప్రభుత్వమే నిర్మించాలని టెక్కలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ కణితి కిరణ్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నియోజకవర్గం పరిధిలోని కోటబొమ్మాళి మండలం తర్లిపేట పంచాయతీలో కిరణ్ పర్యటించారు. ఆగ్రామంలో కొండపై కనీస మౌళిక సదుపాయాలు లేని ప్రాంతంలో పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి ఇప్పటికీ ఇళ్ల నిర్మాణాలు జరగకపోవడం శోచనీయమన్నారు. పేదల పక్షపాతి అని చెప్పుకునే ఈ ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు శ్రీను, రమేష్, హరి, గురయ్య, గణపతి, చిరంజీవి మరియు కోటబొమ్మాళి జనసైనికులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# పాలకొండ ఎస్‌డిపిఒగా జివి.క్రిష్ణారావు



**పాలకొండ, నవంబర్ 13 ప్రభాతవార్త :**
పాలకొండ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారిగా జివి.క్రిష్ణారావు బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం ఆయన మొట్ట మొదటిగా పాలకొండ కోటదుర్గమ్మ అమ్మ వారిని దర్శించుకున్నారు. అక్కడ ఆలయ అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ నూతనంగా వచ్చిన డిఎస్‌పిను ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన పాలకొండ డిఎస్‌పి కార్యాలయ బాద్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ డిఎస్‌పిగా పనిచేసిన ఎం.శ్రావణి బదిలీపై వెల్లారు. పాలకొండ డివిజన్ ప్రాంతంలో శాంతిభద్రతలు నిర్వహణతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు, క్రైం రేటు తగ్గించేందుకు తన వంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా తనను కలసిన విలేకర్లకు తెలిపారు.

# కుల మత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

## –స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, నవంబర్ 13 ప్రభాతవార్త :**
కులం చూడం, మతం చూడం, పార్టీలు అసలే చూడం అని తన పాద యాత్రలో చెప్పిన విధంగా గ్రామాల్లో పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా మధ్యవర్తిత్వం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుని ఖాతాలోనే జమ చేస్తున్నా మని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట సచివాలయం పరిధిలోని వెదుళ్లవలస గ్రామంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం నిర్వహించారు. సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ సమస్యలు ఉంటే వెంటనే అధికారులతో మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాల తర్వాత ప్రతి గడపకు వెళ్లి అందిం చిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్నామంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనపై ఉన్న నమ్మకమని స్పీకర్ తమ్మినేని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు మానుకొండ వెంకటరమణ, సోమరాజు జగన్నాధం, ఎన్ని చంద్రయ్య, సైలాడ దాసునాయుడు, గురుగుబెల్లి నీలారావు, టి.రామారావు, పొన్నాడ రాము, గురుగుబెల్లి ప్రభాకరరావు, కూటుకుప్పల సన్యాసిరావు, మెట్ట ఆనందరావు, పొన్నాడ కృష్ణారావు, మెట్ట వసంత, గురుగుబెల్లి చలపతి, మామిడి ఢిల్లేశ్వరరావు, గురుగుబెల్లి చంద్రయ్య, తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు, సచివాలయం సిబ్బంది వలంటీర్లు పాల్గొన్నారు.

# భరణికోటలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకు



**మెళియాపుట్టి, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మెళియాపుట్టి మండలంలోని భరణి కోట గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను గిరిజనులకు వివరించారు. గిరిజనులకు ప్రత్యేకంగా ఆర్‌ఓఎఫ్‌ఆర్ పోడు పట్టాలు తదితర లబ్ధి చేకూర్చుతున్నారని అన్నారు. అదే విధంగా భరణి కోటలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి 48లక్షల రూపాయలతో నాడు నేడు రెండు విడతలో భాగంగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటిసి ఎండయ్య, ఎంపిపి ప్రతినిధి ఉదయ్‌కుమార్, స్థానిక ఎంపిటిసి రవికుమార్, సర్పంచ్ నేలమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ అలికాన మాధవరావు, ట్రైకార్ డైరెక్టర్ సమర్ సుభాష్, ఎంపీడీఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్‌లైన్ సేవా కార్యక్రమాలు, బాలల హక్కులపై అవగాహన



**రేగిడి, నవంబర్13 ప్రభాతవార్త :**
బెజ్జిపురం యూత్‌క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్డ్ లైన్ కొలాబ్ ప్రాజెక్ట్ తరపున చైల్డ్‌లైన్‌సే దోస్తీ, బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా బెజ్జిపురం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూత్‌క్లబ్ కోశాధికారి జి.అప్పలనాయుడు మాట్లాడుతూ చైల్డ్‌లైన్ సేవా కార్యక్రమాలు గూర్చి, బాలల హక్కులు, సమస్యలు మరియు చట్టాలు గూర్చి తెలిపారు. 14 మండలాల్లో చైల్డ్‌లైన్ సేవలు గూర్చి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 0 నుంచి 18 సంవత్సరాల్లోపు బాలలకు ఎటువంటి ఆపదలో ఉన్నా చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబరు 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ నెల 14 నుంచి 21 వరకు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు వంటి కార్యక్రమాలు ద్వారా వారం రోజుల పాటు బాలల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ నోడల్ కోఆర్డినేటర్ ఎం.సింహాచలం, కొలాబ్ కోఆర్డినేటర్ పి.హేమలత, కౌన్సిలర్ యు.మెహెర్వాణి, సిబ్బంది డి.రాజు, డి.మౌనిక, వై.శంకర్, బి.సంతోషి, ఆర్,నాగలీల, పి.దుర్గారావు, ఎం.భవానీ పాల్గొన్నారు.

# చిట్టి గురువులు పరీక్షలు పరిశీలన



**సంతకవిటి, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలో ఆదివారం నిర్వహిం చిన చిట్టి గురువులు పరీక్షలు జరగు తున్న తీరును ఎంపిడిఓ రఘునాధాచారి పరిశీలించారు. బొద్దూరు, జిఎస్.పురం, తదితర గ్రామాల్లో నిర్వహించిన పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు. చిట్టి గురువులును అక్షరాస్యులుగా మార్చడమే చిట్టిగురువులు అనే పథకం అని అన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎంపీపీ దానయ్య దయతో...



**మందస, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సూచనలు మేరకు సుమారు 3.1 లక్షల ఎంపీపీ నిధులతో బెల్లుపటియా గ్రామానికి స్మశానం వాటికకు మండపం మంజూరు చేయగా ఎంపీపీ డొక్కరి దానయ్య శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ అగ్గున రమణమ్మ, వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, జెడ్పీటిసి సవర చంద్రమ్మ, మండల అధ్యక్షులు అగ్గున్న సూర్యారావు, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జ్ దల్లి జానకిరెడ్డి, పొత్తంగి ఎంపిటిసి రమేష్ పంతులు, సిద్ధిగాం సర్పంచ్ గున్న రమణ, పులారి తవిటయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 14 నవంబర్ 2022

# భార్యను హత్య చేసి ఉరి వేసుకున్న భర్త

## – భార్యపై అనుమానంతో గొంతు కోసిన భర్త – మద్యం మత్తులో ఘటన




**సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త :**
మద్యానికి బానిసైన ఒక వ్యక్తి కట్టుకున్నదాన్నే కడతేర్చి చివరకు తాను కూడా ఉరి వేసుకున్న సంఘటన సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలు ప్రకారం జగన్నాధపురం గ్రామానికి చెందిన దాసరి సింహాద్రి (60), దాసరి ఉమ (48)లకు 26 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ కుటుంబంలో భార్యపై అనుమానం పెను భూతంగా మారి చివరకుహత్యకు దారి తీసింది. భర్త మద్యానికి బానిస కావడంతో భార్యభర్తలు తరచూ గొడవ పడుతుండేవారు. ఇదే క్రమంలో శనివారం రాత్రి కూడా భర్త పూటుగా తాగి రావడంతో ఇద్దరు మధ్య గొడవ జరిగింది. కొంత సమయం అయ్యాక భార్య నిద్రిస్తుండగా మద్యం మత్తులో చాకుతో ఆమె గొంతు కోసి హత్య చేసి, తాను కూడా పక్కనే ఉన్న పూరిపాకలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. తెల్లవారి జామున చుట్టుప్రక్కల వాళ్లు విగత జీవులుగా పడి ఉన్న వీరిని చూసి నౌపడ పోలీసులకు సమాచారం అందించారు. నౌపడ ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్‌టీం వచ్చి హత్యపై వివరాలు సేకరించారు. అనంతరం టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, తహశీల్దార్ చలమయ్య ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శవపంచనామా జరిపి పోస్టుమార్టం కోసం టెక్కలి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

## మానసిక అశాంతికి గురిచేసే

# చర్యలు ప్రభుత్వానికి తగదు

## – ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్




**పాలకొండ, నవంబర్ 13 ప్రభాతవార్త :**
ఉపాధ్యాయులను మానసిక అశాంతికి గురిచేసే చర్యలు ప్రభుత్వం మనుకోవాలని, బోధన విషయాలు తప్ప మిగిలిన బాధ్యతలను నుండి తప్పించాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం పాలకొండలో ఎస్‌టియు పార్వతీపురం మన్యం జిల్లా సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులకు జీతాలు సకాలంలో చెల్లించాలని, వారు దాచుకున్న పొదుపు డబ్బులు పిఎఫ్ ఎపిజిఎల్‌ఐ లోన్లు వెంటనే చెల్లించాలని సరెండర్ బిల్లు ఏడాది పూర్తయినా ఇంకా చెల్లించకపోవడం శోచనీయమని అన్నారు. బదలీలు వెంటనే నిర్వహించి పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు స్థానాలు కేటాయించాలన్నారు. చిన్నచిన్న కారణాలతో షోకాజ్ నోటీసులు జారీ చేయడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎస్‌టియు నూతన కార్యవర్గం ఇదే జిల్లా అధ్యక్షులుగా అవిభాజ్య శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా ఎస్.శ్రీనివాస్ పట్నాయక, ప్రధాన కార్యదర్శిగా కె.ప్రమోద్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా కె.కాంతారావు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎ.కేశవరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన కార్యదర్శి పి.ప్రభాకరరావు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రధాన కార్యదర్శులు ఎస్వీ రమణమూర్తి, డి.శ్యామ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తక్షణమే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టండి



**వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త :**
రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు కోసం ఎదురు చూస్తున్నారని వాటిని తక్షణమే చేపట్టాలని ఎస్‌సి, ఎస్‌టి టీచర్స్ పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతల దుర్గారావు, జిల్లా అధ్యక్షులు అన్ని వెంకటరావులు కోరారు. ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. డిఎ, పిఆర్‌సి, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర అంశాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ చొరవ చూపి సిఎం దృష్టికి తీసుకు వెళ్లి తక్షణమే ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఉపాధ్యాయ రిటైర్‌మెంట్ జీవనాధారమైన ఓపిఎస్‌ను అమలు చేసి వారి కుటుంబాలను ఆదుకుని వారికి భద్రత కల్పించవల్సిందిగా వారు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులపై ఉన్నటువంటి చిన్న చిన్న అభియోగాలు తప్పిదాలను సంజాయిషీ నోటీసులను మానవతా ధృక్పదంతో ఉపసంహరించుకోవాలని వారు కోరారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**పలాస, నవంబర్ 13 ప్రభాతవార్త :**
ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో యువివి నీలావతిలో నవ భారత నిర్మాత, భారతదేశ ప్రప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ తెప్పల ఆనంద్ రావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశాన్ని అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక బాటలో నడిపించారని, నేటి పిల్లలు బాగా చదువుకుని ఉన్న శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా వ్యసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఇషాకోట జోగారావు, బొడ్డు చిన్నారావు, కోశాధికారి యంపల్ల కామేష్, గౌరవ అధ్యక్షులు బి.ఓంకారం, రెయ్యి కృష్ణారావు, ఉపాధ్యక్షురాలు పి.గీతమ్మ, గ్రంథాలయం కన్వీనర్ కుత్తుం ప్రకాశరావు, పూర్వ అధ్యక్షులు తెప్పల వాసుదేవరావు, కుత్తుం వినోద్, కుత్తుం సుధాకర్, జినగ సీతారాం, సాలిన కృష్ణారావు, పెద్దింటి శశిధరవర్మ, గుమ్మడి సాంబమూర్తి, కుందు కృష్ణారావు, దున్న సోమేశ్వరరావు, సంతోష్, దుర్యోధన, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి



**– తాటతీస్తా.. పవన్ కళ్యాణ్**

**విజయనగరం (ప్రభాత వార్త) :**

వైసీపీ ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లాలో పవన్ పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ మీడియాతో మాట్లాడుతూ ఏపీలో రాజకీయ కక్ష సాధింపులు తప్ప అభివృద్ధి లేదని తప్పుబట్టారు. 2024లో వైసీపీ ప్రభుత్వం కూలిపోవాలని, జనసేన రావాలని ఆకాంక్షించారు. జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, అవినీతిపరుల తాటతీస్తామని పవన్ ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మోసాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు బలమైన రాజకీయ అధికారం దక్కాలన్నారు. జనసేనకు ఒక్క అవకాశం ఇస్తే.. మార్పు అంటే ఏంటో చూపిస్తామన్నారు. యువత తన శక్తిని అవినీతి నిర్మూలనకు వినియోగించాలన్నారు. మీ భవిష్యత్ కోసం నన్ను నమ్మండి.. నాపై నమ్మకం ఉంచితే గూండాలతో పోరాడేందుకు నేను సిద్ధమంటూ పవన్ కళ్యాన్ యువతకు పిలుపునిచ్చారు. మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. మత్స్యకారులకు హాని కలిగించే దేనికైనా జనసేన అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. మత్స్యకారులు ఉపాధి కోసం గోవా, ఇతర ప్రాంతాలకు వెళుతున్నామన్నారు. జనసేన అధికారంలోకి వస్తే ఇక్కడే జట్టీలు నిర్మించి వారి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. అవినీతిపై రాజీలేని పోరాటం చేద్దామన్నారు. అవినీతి రహిత ప్రభుత్వాన్ని తీసుకొద్దామన్నారు. ఉత్తరాంధ్ర జనసైనికులు ధైర్యంగా పోరాడాలన్నారు. బలంగా ఎదుర్కోవాలని, కేసులు పెడితే మీతోపాటు తాను వస్తానన్నారు. అవినీతి గోడలు బద్దలు కొడదామని ప్రజలకు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# విశాలాంధ్ర బుక్‌హౌస్ మంచి విజ్ఞానకేంద్రం

**–జాతీయ పుస్తక వారోత్సవాలు ప్రారంభం**



**విజయనగరం కార్పొరేషన్,నవంబర్ 13 ప్రభాతవార్త :**

విజయనగరం విశాలాంధ్ర బుక్ హౌస్‌లో ఆదివారం 55వ జాతీయ పుస్తక వారోత్సవాలు బుక్‌హౌస్ జిల్లా ఇన్‌చార్జి సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ప్రముఖ రచయితలు,కవులు రచించిన ఎన్నో ప్రచురణలు విశాలాంధ్ర బుక్‌హౌస్ అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. మంచి పుస్తకం కావాలంటే విశాలాంధ్రకు వెళ్లాలనే ఆలోచన ఎంతోమంది పాఠకుల్లో ఉంటుందన్నారు.వివిధ దేశాల చరిత్రలను తెలుగులోకి అనువదించిన ఏకైక సంస్థ విశాలాంధ్ర మాత్రమేనని ఆయనన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని విజయనగరం బుక్‌హౌస్‌లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర ప్రచురణలపై 20శాతం,ఇతర ప్రచురణలపై 10 శాతం వరకు ప్రత్యేక తగ్గింపుతో పుస్తకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. పాఠకులు, పుస్తక ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సయ్యద్ ఇబ్రహీం కోరారు.

# వజ్రోత్సవ వేడుకలు జరుపుకొన్న కబీర్‌షా అండ్ పార్టీ



**సాలూరు,నవంబర్ 13 ప్రభాతవార్త :**

పట్టణంలోని 1947లో కబీర్‌షా అండ్ పార్టీ స్థాపించి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక సీతారామ కళ్యాణమండపంలో బాషా ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం వజ్రోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కబీర్షా జ్ఞాపకార్థం ఆయన చిత్ర పటానికి అప్పికొండ సాంబమూర్తి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి అంజలి ఘటించారు. అనంతరం కమిటీ సభ్యులు సంధ్యారాణి గౌరవార్థం దుశ్వాలువాతో ఘనంగా సత్కరించారు. సంధ్యారాణి మాట్లాడుతూ కబీర్షా ఆధ్వర్యంలో కొన్ని ఏళ్లుగా తెలుగు గజల్స్,లలిత గీతాలు కొన్ని వందల పాటలు సర్వ పరిచారని ఆయన పూసపాటి వారి చేతుల మీదుగా 'స్వరమిత్ర' బిరుదు అందుకున్నారని తెలిపారు.వైకాపా నాయకులు జర్జాపు సూరి బాబు, డా.ఆరిశెట్టి మోహనరావు,గణేశ్వరరావు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి గురువుల అభ్యాసకులకు పరీక్షలు



**గరివిడి,నవంబర్ 13 ప్రభాతవార్త :**

అక్షరాస్యతపై ఆదివారం మండలంలోని పాఠశాలలు, సచివాలయాలు వద్ద అభ్యాసకులకు పరీక్షలు జరిగాయి.ఒక్కో పాఠశాల సచివాలయం వద్ద సుమారు 50 మంది అభ్యాసకులకు పరీక్షలను సచివాలయ సంక్షేమ అధికారి, కార్యదర్శి, ఉపాధ్యాయుడు, వాలంటీరు పరీక్షలు నిర్వహించారు.అక్షరజ్ఞానం ఏమేరకు వృద్ధి చెందిందో పరీక్షించారు.తాటిగూడ ఉన్నత పాఠశాల వద్ద అంగ్లోపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శి,సంక్షేమ అధికారి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.పాఠశాలల విద్యార్థులు తమ తమ పాఠశాలల పరిధిలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు గాను కలెక్టర్ సూర్యకుమారి చిట్టిగురువులు పేరిట ఏడాది క్రితం అక్షరాస్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ ఏడాది అక్టోబర్‌లో చిట్టిగురువులు వద్ద అక్షరాలు అభ్యసించిన అభ్యాసకులకుచ పరీక్షలు నిర్వహించి వారి ప్రజ్ఞకు 50 మార్కులు నిర్దేశించారు.జిల్లా అంతటా జరిగిన అభ్యాసకుల పరీక్షలు ఆదివారం ముగిసాయి.ఏ మేరకు అక్షరాస్యత సాధించిందో పరీక్షలు కొలమానంగా నిలవనున్నాయి. అధికారులు గణాంకాల వెల్లడిపై అక్షరాస్యత శాతం ఆధారపడి ఉంటుంది.

# త్రినాథ స్వామి ఆలయం వద్ద అన్న వితరణ



**పాచిపెంట,నవంబర్ 13 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన పాచిపెంటలో వెలసిన త్రినాథ స్వామి ఆలయం వద్ద కార్తీక మాసం పురస్కరించుకుని ఆదివారం స్వామివారిని దర్శించుకునే భక్తులకు అన్న ప్రసాదములు ఏర్పాటు చేసారు.ఈ ఆలయం ఉత్తరాంధ్రలో విశిష్ట ఆలయంగా పేరుగాంచింది.బ్రహ్మ విష్ణు మహేశ్వరుల విగ్రహాలు గత రాజుల కాలంలో ఇక్కడ లభ్యమయ్యేవి.ఈ ఆలయానికి ప్రతి ఆదివారం భక్తులు త్రినాథస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాలు,పట్టణాల నుండి అధిక సంఖ్యలో వస్తుంటారు. గత రెండేళ్లుగా మండల కేంద్రానికి చెందిన టిడిపి మండల కన్వీనర్ పిన్నింటి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ఆదివారం వేలాది మంది మహిళలు స్వామివారిని క్యూలో బారులు తీరి స్వామిని దర్శించుకున్నారు.

# పరిపక్వత లేని నాయకుడు పవన్ కళ్యాణ్



**విజయనగరం (ప్రభాత వార్త) :**

ప్రజాస్వామ్యం అంటే తెలియని, పరిపక్వత లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు డాక్టర్ పి.వి.సూర్యనారాయణ రాజులు అన్నారు. ఆదివారం సాయంత్రం విజయనగరంలోని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటనను శనివారం నాడే స్వాగతించామన్నారు. పవన్ కళ్యాణ్ తన పర్యటనకు కారణం తెలియకుండా అవినీతి జరిగిందంటూ కేకలు వేస్తూ, తన రాజకీయ ఉనికిని చాటుకోవడానికి చేసిన పర్యటన ఇది అని అన్నారు. ఏదైనా అవినీతి జరిగితే కేవలం ప్రకటనలు కాకుండా నిరూపించే దమ్ము పవన్ కళ్యాణ్‌కి ఉందా అని ప్రశ్నించారు. గుంకలానికి వచ్చావు, చూసావు, వెళ్లావు తప్ప గుంకలాంలో ఒక రూపాయి అయినా అవినీతిని చూపించగలవా పవన్ కళ్యాణ్ అని అన్నారు. తన చేతకానితనంతో ప్రజలను మభ్యపెట్టేందుకు, చంద్రబాబుని సంతోషింప చేయడానికి పర్యటన చేస్తున్నారే తప్ప రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. 2024లో పవన్ కళ్యాణ్‌కి ఓటమి తప్పదన్నారు. అభిమానుల కేకలతో, ముఖ్యమంత్రి అయిపోయినట్టు చంకలు గుద్దుకుంటున్నారు తప్ప 175 స్థానాలలో పోటీ చేసే సత్తా కానీ గెలిచే శక్తి కానీ పవన్ కళ్యాణ్‌కి ఉందా అని అన్నారు. సినిమా నటుడిగా పవన్ కళ్యాణ్‌ని చూడడానికి అభిమానులు వస్తున్నారన్నారు. మంత్రుల అవినీతి గురించి మాట్లాడుతున్నారని, నిరూపించే సత్తా పవన్ కళ్యాణ్‌కి ఉందా అని అన్నారు. గుంకలాం పర్యటనలో పవన్ కళ్యాణ్ ఒక్క లబ్ధిదారుడుతో కూడా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాజకీయాలకతీతంగా, అర్హత ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రనజలకు సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గోల గోవిందుడుది, ముడుపులు వెంకటేశ్వరస్వామివి అన్న చందంగా ఎన్నికల ముందు గోల నీది, విజయం మాది అని అన్నారు. ఋషికొండకు వెళ్లిన పవన్ కళ్యాణ్ ఏమి నిరూపించారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖ పరిపాలన రాజధానిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశేషమైన కృషి చేస్తూ ఉంటే, జగన్ పరిపాలనకు అడ్డంకులు పెడుతున్న మాట వాస్తవం కాదా అని అన్నారు. రాని అధికారం కోసం, లేని భ్రమలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయవద్దన్నారు. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ నేతృత్వంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. పవన్ పర్యటనకు సామాన్య ప్రజలు ఎవరూ రాలేదని, కేవలం అభిమానులు వచ్చారనే సంగతి గ్రహించాలన్నారు. అట్టహాసంగా వచ్చామని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్, వచ్చి ఏం సాధించారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రశ్నించే అర్హత చంద్రబాబునాయుడుకు, పవన్ కళ్యాణ్‌కు లేదన్నారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ కేఏ పాల్‌కు, పవన్ కళ్యాణ్‌కు తేడా లేదన్నారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్న మాట, భాష ప్రజలను రెచ్చగొట్టేవిధంగా ఉన్నాయని, యువతను పెడత్రోవ పెట్టేవిధంగా ఉన్నాయన్నారు. ప్యాకేజీ ఉంటేనే పవన్ కళ్యాణ్ రోడ్డు మీదకు వస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వేల కోట్ల రూపాయలతో ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని, ఎక్కడ అవినీతి లేకుండా పారదర్శకంగా నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. శాసన మండలి సభ్యులు డాక్టర్ పి.వి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పర్యటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని జనసేన నాయకులు చెబుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉందన్నారు. కేవలం 1500 మంది ఉంటే అది బ్రహ్మరథం అంటారా, లేక విశాఖపట్నంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్తంలో ప్రధాని రాకకు లక్షలాది మందితో జరిగిన సభను బ్రహ్మరథం అంటారా అని ప్రశ్నించారు. ఒక్క సీటు కూడా గెలవని పవన్ కళ్యాణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓడిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే అర్హత పవన్ కళ్యాణ్‌కు లేదన్నారు. పరిపక్వత లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జోనల్ ఇన్‌ఛార్జిలు, కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ప్యాకేజీ రాజకీయాలు మానుకోవాలి

**– ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు**



**నెల్లిమర్ల, నవంబరు 13 ప్రభాతవార్త :**

జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ ప్యాకేజి రాజకీయాలు మానుకోవాలని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. నెల్లిమర్లలోని ప్రెస్‌క్లబ్ ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఉసి గొల్పినప్పుడే ప్రజల్లోనికి వచ్చి తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పవన్ పనిచేస్తే గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు లోపాలను ఎందుకు ప్రశ్నించలేదని సురేష్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.సిఎం జగన్మోహన రెడ్డి ఒకే సారి రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని అన్నారు. ఈ ఘనత సిఎం జగన్‌దేనని అన్నారు. అలాగే ఇళ్లను కాకుండా ఏకంగా గ్రామాలనే నిర్మిస్తున్నారని అన్నారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల కాలం నిర్మాణాల్లో ఆలస్యం జరగడం వాస్తవమేనని అన్నారు. అయితే సకాలంలోనే ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని పవన్ కళ్యాణ్ మాట్లాడాలని ఎంఎల్‌సి సురేష్‌బాబు సూచించారు. దేని కోసం పవన్ పర్యటిస్తున్నాడో చెప్పాలని ఆయన సవాల్ చేశారు. ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం మహా యజ్ఞం అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 21.25 లక్షల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఆయన వివరించారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడూ పేదల కోసం ఈ తరహా ఆలోచన చేయలేదని సురేష్‌బాబు ఆరోపించారు. విశాఖలో ప్రధాని మోదీ సభ లక్షలాది మందితో విజయవంతం అయిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి ఈ జిల్లా నుంచి మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కృషి ఎనలేనిదని సురేష్‌బాబు పేర్కొన్నారు. రామతీర్థంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు అంబళ్ల కిరణ్, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉండండి..ప్రాణాలను కాపాడుకోండి



**శృంగవరపుకోట,నవంబర్ 13 ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు తాగుడుకు దూరంగా ఉండాలని ఎఎ గ్రూపు సభ్యులు తెలిపారు. ఆదివారం మండలంలోని పోతనాపల్లి గ్రామంలో ఆల్కహాలిక్ ఎరానిమస్ ఎఎ గ్రూపు 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో చాలా మంది తాగుడుకు బానిసై అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఒక్కొక్క సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అలాగే వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఈ విధంగా తాగుడు వలన లక్షలాది కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందువలన ప్రతి ఒక్కరు తాగుడుకు దూరంగా ఉండాలని,ప్రాణాలు నిలపుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 14 నవంబర్ 2022

# పవన్ కళ్యాణ్ ఆరోపణలు నిరాధారం!

**వైకాపా జిల్లా అధ్యక్షులు, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం (ప్రభాత వార్త) :**

పేదల కోసం నిర్మిస్తున్న ఇళ్ల పథకంలో అవినీతికి తావులేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు నిరాధారమని జెడ్పి చైర్‌పర్సన్, వైకాపా జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఖండించారు. ఆదివారం జెడ్పి మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలన్నింటిని తోచిపుచ్చారు. ఆయన చేసిన ఆపణలు ఏ ఒక్క దానికి ఆధారాలు లేవన్నారు. ఒక్క లబ్ధిదారుడు కానీ, రైతు కానీ ఎక్కడైనా అవినీతి జరిగిందని పవన్ కళ్యాణ్‌కు చెప్పారా, లేదా వైసీపీ నాయకుడు ఎవరైనా డబ్బులు తీసుకున్నారని, మధ్యవర్తిగా వ్యవహరించారని ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని సవాల్ విసిరారు. ఒక్క పైసా కూడా అవినీతికి తావు లేకుండా రాష్ట్రంలో 35 ఇళ్లను పేదలకు అర్హులైన వారికి ఇళ్లు, ఇళ్ల పట్టాలు కింద ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రయాణించిన రహదారి అంతా తమ హయాంలోనే నిర్మించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రోడ్డు వేయలేదన్నారు. గత ప్రభుత్వం టిడ్కొ ఇళ్లను సగం సగం నిర్మించి గాలికొది లేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆ ఇళ్లను పూర్తిస్థాయిలో నిర్మించి మౌళిక సదుపాయాలతో లబ్ధిదారులకు అందించామని, మరికొన్ని త్వరలో అందిస్తామ న్నారు. గృహ నిర్మాణ పథకానికి కేంద్రం అందిస్తున్న సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కేంద్ర వైద్యశాఖామంత్రి జిల్లా పర్యటనలో గుంకలాం లేఅవుట్‌ను సందర్శించి ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రశంసించారని గుర్తు చేశారు. పేదలకు అందిస్తున్నత సంక్షమ, అభివృద్ధి పథకాల్లో రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరాన్నరు. ఎవరైనా సంక్షేమే పథకాలను ఆహ్వానించవలసిందేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో ఏవిధంగా పేదలను దోచుకుందో వివరించి ధ్వజమెత్తారు. అప్పుడు జరిగిన అవినీతిని పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. అతిపెద్ద లేఅవుట్‌గా గుంక లాంలో సుమారు 10 లక్షల విలువైన భూమిని ఒక్కొక్క లబ్ధిదారుడికి పట్టా చేసి ఇసుక, పిక్క, నీరు, ఇనుము లేఅవుట్‌లో సమకూర్చి లబ్ధిదారుడు ఇబ్బందులు పడకుండా ఇళ్లు నిర్మించుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచన విధానమని అన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు హయాంలో మూడు సెంట్లు భూమి ఇస్తామని చెప్పారని ఎక్కడైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. జగనన్న ఇళ్ల కాలనీకి శంకుస్థాపన చేసి రెండేళ్లు తరు వాత ఇప్పుడు జిల్లాకు వచ్చిన పవన్ కళ్యాణ్ తగుదునమ్మా అంటూ ఎవరో చెప్పి విషయా లను మోసుకువచ్చి అవినీతి జరిగిందంటూ రాద్ధాంతం చేయడం ఒక రాజకీయ పార్టీ అధ్యక్షునిగా ఆయనకు తగదన్నారు. ఆధారాలు లేకుండా విమర్శించడం తగదన్నారు. విశాఖ ప్రాముఖ్యతేమిటో, ప్రధాన మంత్రి మోడీ విశాఖ పర్యటనలో చెప్పిన మాటల్లోనే ఉందని పరోక్షంగా విశాఖ రాజధాని అయితే అభివృద్ధి జరుగుతుందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలో చూసినా అభివృద్ధి జరిగిందంటే అప్పట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలోనేనని స్పష్టం చేశారు.

**ఏనుగుదాడిలో మృతి చెందిన**

# కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**కురుపాం,నవంబర్ 13 ప్రభాతవార్త :**

ఏనుగుదాడిలో మృతి చెందిన కొమరాడ మండలం కల్లికోట గ్రామానికి చెందిన దాసరి గోవింద కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఆశావాహిని శత్రుచర్ల పల్లవి అన్నారు. ఆదివారం ఆమె కల్లికోట గ్రామాన్ని సందర్శించి గోవింద కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏనుగులను తరలించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా నష్టపోయిన ప్రభుత్వం 50లక్షల రూపాయలను ఎక్స్‌గ్రేషియా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు.

# సైనిక్‌స్కూల్‌లో ఘనంగా డైమండ్ జూబ్లీ వేడుకలు



**విజయనగరం కలెక్టరేట్,నవంబర్ 13 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కోరుకొండ సైనిక్‌స్కూల్ డైమండ్ జూబ్లీ వేడుకలు ఆదివారం పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ విద్యార్థులు సైకోరియన్‌లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలు జరుపుకొన్నారు. ఈ పాఠశాల రక్షణ దళాలకు కీలక ఫీడర్‌గా ఉంది. 700మందికి పైగా క్యాడెట్లు నేషనల్ డిఫెన్స్ అకాడెమీలో చేరారు. పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు లెఫ్టినెంట్ జనరల స్థాయికి,సాయుధ దళంలో సమాన స్థాయికి చేరడం విశేషం. అదే విధంగా పాఠశాల విద్యార్థులు సివిల్‌సర్వీసెస్,ఇతర రంగాలలో ఉన్నతస్థాయిలో రాణించారు. ఆర్‌బిఐ మాజీ గవర్నర్ డి.సుబ్బారావు కోరుకొండ పూర్వ విద్యార్థి కావడం మరో విశేషం.ఈ సందర్భంగా కల్నల్ అరుణ్ కులకర్ణి,ప్రిన్సిపాల్,సైకోరియన్‌లు యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి యుద్ధ వీరులకు ఘనంగా నివాళులర్పించారు. కల్నల్ సంతోష్‌బాబు భార్య, తల్లి దండ్రులు, ఎంవిసి అతని అత్యున్నత త్యాగానికి గౌరవ సూచకంగా లెఫ్టినెంట్ జనరల్,కెఆర్ రావు,సీనియర్ సైకోరియన్ ద్వారా సత్కరించారు.



# తారాపురంలో మహిళ మిస్సింగ్

**రామభద్రపురం,నవంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని తారాపురం గ్రామానికి చెందిన లక్ష్మణరావు అనే వ్యక్తి,తన భార్య సరోజ ఈ నెల 11వ తేదీనుండి కనిపించడం లేదని పోలీసులు ఫిర్యాదు చేసారు. గ్రామంలో తన భార్య ఫర్నిచరు వ్యాపారం నిర్వహిస్తుంటుందని ఆ రోజు మధ్యాహ్నం 12గంటలకు ఇంటివద్ద నుండి బయలుదేరి సాలూరు ఆంధ్రా బ్యాంకు వెళ్లిందని తిరిగి తమ గ్రామానికి చేరుకోలేదన్నారు. తన కోసం పలుచోట్ల వెతికినా ఆచూకీ తలియలేదన్నారు. తమకు ఇద్దరు పిల్లలున్నారని,తన భార్య ఆచూకీ కనిపెట్టి తమకు న్యాయం చేయాల్సిందింగా ఆయన పోలీసులను కోరారు.

